


తిరుమల,జూలై 16(ప్రభాతవార్త)ప్రతినిధి:
ఎండవేడినుండి ఉపశమనం కల్పిస్తూ వరుణదేవుడు బుధవారం సాయంత్రం తిరుమలను పలకరించాడు. భారీగా కురిసిన వర్షంతోభక్తులు పులకించారు. ఎండలకు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమయంలో సాయంత్రం ఒక్కసారిగా ఆకాశంమేఘావృతమై చల్లటిగాలులు వీయడంతో రెండురోజులుగా ఆకాశంలో వాతావరణంలో మార్పులు రావడంతో వర్ష రూపంలో ప్రభావం చూపింది. తిరుమల కొండపై, తిరుపతిలోనూ సుమారు అర్ధగంట భారీ వర్షం కురిసింది. వర్షంతో వాతావరణం మారిపోయి చల్లటిగాలులు వీస్తున్నాయి.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# సచివాలయ ఎఎన్ఎంల బదిలీల్లో భారీ అక్రమాలు

## కౌన్సెలింగ్ పూర్తయి వారం రోజులైన పోస్టింగ్ అర్డర్స్ ఇవ్వని డిఎంహెచ్ఓ కార్యాలయం

## ఒకొక్క పోస్టింగ్‌కు రూ.40 నుండి రూ.60 వేలు వసూలు!!- లంచం ఇవ్వని వారికి మారుమూల ప్రాంతాలకు పోస్టింగ్స్



చిత్తూరు, జులై 16 (ప్రభాతవార్త:
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో పారదర్శకంగా నిర్వహించాల్సిన సచివాలయ ఎఎన్ఎంల బదిలీల కౌన్సెలింగ్‌లో భారీ అక్రమాలు చోటు చేసుకున్నాయి. గ్రామ, వార్డు సచివాలయాల్లో చిరుద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న ఎఎన్ఎంలు ప్రస్తుతం జరుగుతున్న బదిలీల్లో సమీప ప్రాంతాల్లో పోస్టింగ్స్ పొందడానికి డిఎంహెచ్ఓ కార్యాలయ అధికారులకు భారీ మొత్తంలో ముడుపులు చెల్లించి పోస్టింగ్స్ ఇప్పించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముడుపులు చెల్లించని సచివాలయ ఎఎన్ఎంలను డిఎంహెచ్ఓ కార్యాలయ అధికారులు నిర్ధాక్షిణ్యంగా సుదూర ప్రాంతాలకు బదిలీ చేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామ, వార్డు సచివాలయ ఎఎన్ఎంల బదిలీలను జూన్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఫ్యామిలీ అండ్ వెల్ఫేర్ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేసినా సిఎం నారా చంద్రబాబునాయుడు జిల్లా పర్యటన జులై 2, 3 తేదీల్లో వుండటంతో గ్రామ, వార్డు సచివాలయ ఎఎన్ఎంల బదిలీల ప్రక్రియను డిఎంహెచ్ఓ కార్యాలయ అధికారులు సకాలంలో నిర్వహించలేకపోయారు. సిఎం పర్యటన పూర్తి కావడంతో గ్రామ, వార్డు సచివాలయ ఎఎన్ఎంల బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించిన డిఎంహెచ్ఓ కార్యాలయ అధికారులు ఇప్పటి వరకు ఏ ఒక్కరికి పోస్టింగ్స్ అర్డర్స్ ఇవ్వలేదు. మొదట రెండు రోజుల్లో గ్రామ, వార్డు సచివాలయ ఎఎన్ఎంల బదిలీ కౌన్సెలింగ్ నిర్వహించి పూర్తి చేస్తామని చెప్పిన డిఎంహెచ్ఓ కార్యాలయ అధికారులు అనంతరం నాలుగు రోజుల పాటు గ్రామ, వార్డు సచివాలయ ఎఎన్ఎంల బదిలీ కౌన్సెలింగ్ ప్రక్రియను నిర్వహించారు. జిల్లాలో ఎన్నడు లేని విధంగా వెబ్ కౌన్సెలింగ్ ద్వారా డిఎంహెచ్ఓ కార్యాలయ అధికారులు నిర్వహించిన ఈ గ్రామ, వార్డు సచివాలయ ఎఎన్ఎంల బదిలీ కౌన్సెలింగ్‌లో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఆరోపణలకు బలం చేకూరేవిధంగా డిఎంహెచ్ఓ కార్యాలయ అధికారులు ఇప్పటి వరకు బదిలీ అయిన గ్రామ, వార్డు సచివాలయ ఎఎన్ఎంలకు బదిలీ ఉత్తర్వులు అందజేయలేదు. వెబ్ కౌన్సెలింగ్‌లో మొదటి రోజు ఖాళీగా వున్న ప్రదేశాలు రెండవ రోజు కౌన్సెలింగ్ సమయానికి బ్లాక్ చేశారు. అలాగే రెండవ రోజు కౌన్సెలింగ్ జరిగి ఖాళీగా వున్న ప్రదేశాలను డిఎంహెచ్ఓ కార్యాలయ అధికారులు మూడవ రోజుకు బ్లాక్ చేశారు. దీంతో అత్యధిక గ్రామ, వార్డు సచివాలయ ఎఎన్ఎంలు సుదూర ప్రాంతాలకు అప్షన్స్ పెట్టుకోవాల్సి వచ్చింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ అధికారులు ఒకొక్క గ్రామ, వార్డు సచివాలయ ఎఎన్ఎం పోస్టుకు రూ.40 నుండి రూ.50 వేల వరకు ముడుపులు తీసుకుని వారికి అనువైన ప్రాంతాలకు పోస్టింగ్స్ ఇచ్చినట్లు ప్రస్తుతం ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సీనియార్టీ జాబితాలో మొదట వున్న వారికి ఇవ్వని ప్రదేశాలను ఆపై వచ్చిన వారికి ఆ ప్రదేశాలను కేటాయించడంపై ప్రస్తుతం ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో కీలకంగా వ్యవహరించే అధికారులు ఈ మేరకు పక్కా ప్రణాళికతో గ్రామ, వార్డు సచివాలయ ఎఎన్ఎంల నుండి భారీ ఎత్తున ముడుపులు తీసుకుని వారికి అనువైన ప్రాంతాల్లో పోస్టింగ్స్ వచ్చేలా చేశారని ప్రస్తుతం పోస్టింగ్స్‌లో అవకాశాలకు కొల్పోయిన గ్రామ, వార్డు సచివాలయ ఎఎన్ఎంలు ఆరోపణలు సంధిస్తున్నారు. ఇది వరకు గ్రామ, వార్డు సచివాలయ ఎఎన్ఎంల పదోన్నతుల కౌన్సెలింగ్‌ను సైతం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు జిల్లా రెవెన్యూ అధికారినే తప్పుదోవ పట్టించి చివరి 50 మంది గ్రామ, వార్డు సచివాయల ఎఎన్ఎంలకు ఎక్కడ పడితే అక్కడికి పోస్టింగ్ ఇచ్చారు. ఈ విషయంపై 'ప్రభాతవార్త'లో డిఆర్ఓ చెవి పువ్వు అనే శీర్షికతో 'వార్త' ప్రచురితం కావడంతో డిఆర్ఓ స్పందించి చివరి 50 మంది గ్రామ, వార్డు సచివాలయ ఎఎన్ఎంలకు రీ-కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్స్ ఇచ్చారు. ప్రస్తుతం జరిగిన గ్రామ, వార్డు సచివాలయ ఎఎన్ఎంల బదిలీ కౌన్సెలింగ్ మొత్తం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల చెప్పు చేతుల్లో జరుగడంతో భారీగా అక్రమాలు చోటు చేసుకున్నాయని బదిలీల్లో అర్హులైన వారికి తీరని అన్యాయం జరిగిందని, ఈ విషయంలో జిల్లా ఉన్నత అధికారులు కలుగజేసుకుని అన్యాయానికి గురైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని బాధిత ఎఎన్ఎంలు వేడుకుంటున్నారు.

# పుష్పపల్లకిలో పురుషోత్తముడు



తిరుమల,జూలై 16 ప్రభాతవార్తప్రతినిధి:
ఆణివార ఆస్థానం పురస్కరించుకుని బుధవారం సాయంత్రం వరుణదేవుడు పలకరింపుతో భారీ వర్షంలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు పుష్పపల్లని అధిరోహించి భక్తులకు అభయమిచ్చాడు. ఆద్యంతం పుష్పపల్లకిసేవ మొదలైనప్పటినుండి ముగిసేవరకు వర్షం కురవడం విశేషం. ఈ వాహనసేవలో పెద్దజియ్యంగారు,చిన్నజియ్యంగారు,టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు దంపతులు, టిటిడి అదనపు ఈఓచిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి దంపతులు, బోర్డు సభ్యులు, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం,ఆలయ పేష్కార్ రామకృష్ణ, విఎస్ఓలు ఎస్టీవి రామ్‌కుమార్, సురేంద్ర,ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలేశునికి "నిత్యైశ్వర్యోభవ:" ఆశీర్వాదం



తిరుమల, జూలై 16ప్రభాతవార్తప్రతినిధి:
భక్తులు భగవంతుడి ఆశీస్సులతో అర్చకస్వాముల ఆశీర్వాదం తీసుకోవడం పరిపాటి. అయితే అందుకు భిన్నంగా ఆణివార ఆస్థానం రోజు కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామినే జీయంగార్లు, ఆలయ అర్చకులు స్వామివారిద్వారా బియ్యపు దక్షిణ స్వీకరించి "నిత్యైశ్వర్యోభవ:"అని ఆశీర్వదించారు.. ఆలయంలో ఆణివార ఆస్థానం సందర్భంగా బుధవారం ఉదయం పెద్దజీయర్,చిన్నజీయర్,టిటిడి ఇఒ చేతులకు "లచ్చన"తాళపు చెవిగుత్తిని వరుసక్రమంగలో కుడి చేతికి తగిలించారు. "రూపాయి" హారతి చందనం, తాంబూలం,తీర్థం, శఠారి మర్యాదలు చేసిన అనంతరం తాళపు చెవిగుత్తిని మూలవిరాట్టు వేంకటేశ్వరస్వామి పాదాలచెంత ఉచడంతో ఆస్థానం ముగిసింది. బంగారువాకిలిలో ఘంటామండపంలో ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు నివేదించారు. ఆస్థానం సందర్భంగా పెద్దజీయర్‌స్వామి పెద్ద వెండితట్టలో ఆరు పెద్దపట్టువస్త్రాలను తలపై పెట్టుకుని మంగళవాయిద్యాల నడుమ భక్తితో ఆలయంలోనికి చేరుకున్నారు. నాలుగు పట్టువస్త్రాలు వెంకన్న మూలవిరాట్టుకు, ఒకటి మలయప్పస్వామికి, మరొకటి విశ్వక్సేనులవారికి అలంకరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు దంపతులు, టిటిడి ఈఓశ్యామలరావు దంపతులు, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి దంపతులు, బోర్డు సభ్యులు ,ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం,ఆలయ పేష్కార్ రామకృష్ణ, విఎస్ఓలు ఎస్టీవిరామ్‌కుమార్, అల్లంసురేంద్ర, ఆలయ ఏవిఎస్ఓ రాజశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు. తిరుపతి స్థానిక ఆలయాల్లోనూ ఆణివార ఆస్థానం వేడుకగా జరిగింది.

# చెంగల్వరాయస్వామి ధ్వజారోహణం

## శాస్త్రోక్తంగా పూజలు




శ్రీకాళహస్తి, జూలై 16 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయంలోని చెంగల్వరాయస్వామి వార్షిక ఆడికృత్తిక మహోత్సవాల సందర్భంగా బుధవారం ధ్వజారోహణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం అలంకార మండపంలో శ్రీసుబ్రమణ్యం స్వామి వల్లిదేవసేన సమేత ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేకాలంకారం నిర్వహించారు. ఆలయ వేదపండితులు అర్ధగిరి వారి సహచరులు వేద మంత్రాలను పఠిస్తుండగా ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్,సంబంధం గురుకుల్ పర్యవేక్షణలో అర్చకులు సురేష్ గురుకుల్, నిరంజన్ గురుకుల్ ఆధ్వర్యంలో ధ్వజారోహణ పూజా కార్యక్రమాలు కన్నుల పండువగాసాగాయి. శ్రీవల్లి దేవసేన సమేత శ్రీచెంగల్వరాయస్వామి ఉత్సవ మూర్తికి దివ్యాలంకరణ చేసి కొలువుదీర్చారు. అనంతరం కలశస్థాపన పూజలను నిర్వహించారు. అనంతరం వేదమంత్రోచ్చారణలతో చెంగల్వరాయ స్వామి ఎదురుగా ధ్వజపతాక ముగ్గును పుష్పాలతో తీర్చిదిద్ది ధ్వజారోహణ పూజలను వేదమంత్రోచ్చా రణలతో శా స్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం హోమపూజలను జరిపి హోమగుండంలో పూజద్ర వ్యాలను సమర్పించి పూర్ణాహుతి గావించారు. అనంతరం కలశ ఉద్వాసన చేసి చెంగల్వరాయస్వామి మూలవిరాట్టుకు విశేషపూజలను జరిపి పూర్ణహారతి ఇచ్చారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఇఒ డి.బాపిరెడ్డి ఆదేశాలతో ఎఇఒ విద్యాసాగర్‌రెడ్డి ఆలయ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, పిఆర్ఓ హరియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తెగుళ్లబారిన అరటితోటలు.. పట్టించుకోని అధికారులు



వి.కోట, జూలై 16 ప్రభాతవార్త
వి.కోట మండలంలో రైతులు సాగు చేస్తున్న అరటితోటలు పలు చోట్ల తెగుళ్ల బారిన పడ్డాయి. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. మండలంలో సుమారు వెయ్యి ఎకరాల్లో రైతులు అరటి సాగు చేస్తున్నారు. రెండేళ్లపాటు దిగుబడి వచ్చే అరటితోటల్లో మొదటి పంట కోతపూర్తయింది. రెండో పంటకు మొక్కలు వదలగా తెగుళ్ల సోకాయి. దీంతో చెట్లు ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. కాగా పంటసాగు, రక్షణలపై అవగాహన కల్పించాల్సిన ఉద్యానవన అధికారి రైతులకు సహకరించడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించాలని రైతులు కోరుతున్నారు.

# డెంగ్యూ కలకలం

## అలిమేలు మంగాపురం గ్రామంలో నలుగురికి నిర్ధారణ



సత్యవేడు, జూలై 16 ప్రభాతవార్త:
మండలంలోని అలిమేలు మంగాపురంగ్రామంలో డెంగ్యూ కలకలం రేగింది. నలుగురికి డెంగ్యూ లక్షణాలు ఉన్నట్టు ప్రాథమికంగా బయట పడడంతో గ్రామ సర్పంచ్ శిరీష శ్రీనివాసులు రెడ్డి సమాచారాన్ని మంగళవారం సాయంత్రం దాసుకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులకు ఇచ్చారు. వెంటనే వైద్యులు స్పందించి బుధవారం ఏఎం పురం గ్రామంలో దాసుకుప్పం పీహెచ్‌సీ వైద్యాధికారి హర్షవర్ధన్ ఆధ్వర్యంలో సర్పంచ్ శిరీష శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి డెంగ్యూ వ్యాధికి సంబంధించిన రాపిడ్ పరీక్షలు నిర్వహించారు. ఇందులో నలుగురికి డెంగ్యూ లక్షణాలు ఉన్నట్టు బయట పడింది. ఇందులో గీత, గోవిందమ్మకు డెంగ్యూ ఉన్నట్టు తుది పరీక్షల్లో తేలింది. మిగిలిన వెంకటరెడ్డి, అభిరామికి రాపిడ్ వైద్య పరీక్షలు డెంగ్యూ లక్షణాలు కని పించగా వీరిని తుది పరీక్షల కోసం పెద్ద ఆస్ప త్రికి పంపించారు. డెంగ్యూ నిర్ధారణ ఇద్దరికి ప్రాథమిక వైద్యచికిత్స అనంతరం పెద్దాస్పత్రి రెఫర్ చేశారు. ఒక చిన్నారి పాపను సూళ్లూరు పేటలోని బాలిక శిశు సంరక్షణ కేంద్రానికి పంపడం జరిగింది. ఇప్పటికే గ్రామంలో దాదాపు 20 మంది విష జ్వరాలు బారిన పడి మంచం పట్టారు. ఈ క్రమంలో వైద్య బృందం ఇళ్ళను సందర్శించి జ్వర పీడితులకు వైద్య చికిత్స అందించారు. మరో పక్క దోమలు నివారణకు గాను గ్రామంలోసర్పంచ్ శిరీష శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో వైద్యులు హర్షవర్ధన్, తిరుపతి సబ్ యూనిట్ అధికారి మోహన్ పర్యవేక్షణలో మలాథిన్ మందును మురుగునీరు నిల్వ ఉన్న చోట, డ్రైనేజీ కాలువలు, ఇళ్ళ వద్ద నీరు నిల్వ ఉన్న చోట స్ప్రే చేయడం జరిగింది. కాగా అలిమేలుమంగాపురం గ్రామంలో పలువురికి డెంగ్యూ లక్షణాలు బయటపడడంతో గ్రామస్తుల్లో ఆందోళన నెలకొంది. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్‌లు దామోధర్‌రెడ్డి, మునస్వామి యాదవ్, జనసేన మాజీ మండల కో-ఆర్డినేటర్ సాయికుమార్‌రెడ్డి, డిల్లీబాబు యాదవ్, దాసుకుప్పం పీహెచ్‌సీ ఎంపీహెచ్‌ఈవో సుబ్రహ్మణ్యం, ఎంపీహెచ్‌ఎస్ మురళి, ఎంఎల్‌హెచ్‌పీ సౌమ్య, ఏఎన్‌ఎం రేణుక, ఆశ వర్కర్లు బుజ్జమ్మ, మీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సప్తగిరులకు వెండిమబ్బుల సోయగం



**వరుణదేవుడు పలకరించడంతో బుధవారం సాయంత్రం వర్షం ఆగిన తరువాత వెండిమబ్బులు సప్తగిరులకు అందాన్ని చేకూర్చాయి. మబ్బులు కొండలను తాకడం తిరుపతివాసులకు అనుభూతినిచ్చింది**
కెఆర్ కిషోర్, ఫోటోగ్రాఫర్, తిరుపతి

# మామిడి రైతుల వివరాలను పరిశీలించిన కలెక్టర్



తవణంపల్లి, జులై 16 ప్రభాతవార్త:
మండలంలో ప్రస్తుత సీజన్‌లో మామిడి కాయలను ఫ్యాక్టరీలు, మండీలు, ర్యాంపులకు సరఫరా చేసిన మామిడి రైతుల వివరాలను సంబంధించిన డేటాను కలెక్టర్ సుమిత్‌కుమార్ బుధవారం పరిశీలించారు. ఈ మేరకు మండలంలోని పైమాఘం, గాజులపల్లి, నల్లకుంట సచివాలయాల పరిధిలో మామిడి రైతులు ఫ్యాక్టరీలు, ర్యాంపులు, మండీలకు సరఫరా చేసిన డేటాకు సంబంధించి ఆయన పరిశీలించారు. ఇందులో భాగంగా మామిడి కాయలు సరఫరా చేసిన రైతు పేర్లు, వారి ఆధార్ కార్డు నెంబర్లు, వారి బ్యాంకు పాస్ బుక్ నెంబరు, బ్యాంకు ఐఎఫ్ఎస్‌సి కోడ్ల వివరాలు సక్రమంగా వున్నాయా! లేదా! అని కలెక్టర్ పరిశీలించారు. అలాగే మామిడి సరఫరా చేసిన రైతులకు సంబంధించి పొలం విస్తీర్ణం, ఎంత మొత్తంలో మామిడి కాయలను సరఫరా చేశారు! అనే వివరాలను సైతం ఆయన పరిశీలించారు. మామిడి కాయలు సరఫరా చేసిన రైతుల వివరాలను పక్కాగా డేటా వుంచాలని ఆదేశించారు. మామిడి కాయలు సరఫరా చేసిన రైతులకు జూన్ నెలకు సంబంధించి జులై నెలలో జులై నెలలో సరఫరా చేసిన రైతులకు ఆగస్టు నెలలో సబ్సిడీ మొత్తంను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి మధుసూధన్‌రెడ్డి, తవణంపల్లి తహసిల్దారు సుధాకర్, మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్, ఉద్యాన అధికారి హారిక, ఆయా సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేణిగుంటలో గాలివాన.. రోడ్లన్నీ జలమయం

## కూలిన చెట్లు... ఆగిపోయిన విద్యుత్..



.రేణిగుంట జూలై 16 ప్రభాతవార్త
రేణిగుంటలో బుధవారం గాలివాన బీభత్సం సృష్టించింది. దాదాపు 15 నిమిషాలు వాన కురిసింది. ఈ వానకు రోడ్లన్నీ జలమయం అయ్యాయి. కురిసిన వర్షపు నీరు ప్రవహించడానికి వీలు లేకుండా ఆక్రమణలవల్ల కురిసిన వర్షపు నీరు కురిసినట్లే రోడ్లపై నిలిచిపోయింది. ఈ క్రమంలో వర్షపు నీటితో రోడ్లు నిండిపోయాయి. వర్షపు నీటితో మురుగు కాల్వలోని నీరు కలవడంతో దుర్గంధం వెదజల్లింది. వానకు కొన్ని వీధుల్లో పెద్ద పెద్ద చెట్లు పడిపోయాయి. చెట్లు విద్యుత్ తీగలపై పడడం వల్ల పలు ట్రాన్స్ఫార్మర్ వద్ద పెద్ద శబ్దంతో పొగలు వచ్చాయి. ఈ నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. సుమారు 15 నిమిషాలు గాలివాన వస్తే రేణిగుంట పట్టణ పరిస్థితి ఇలా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణలకు అడ్డుకట్ట వేసి వర్షపు నీరు ఎలాంటి అడ్డంకులు లేకుండా ప్రవహించేలా చర్యలు చేపట్టకపోతే పరిస్థితి దుర్భరంగా మారనుంది.

# ఏ ఆలయంలో జూలైలో ఆడికృత్తిక నిర్వహించడం లేదు

**-మరి శ్రీకాళహస్తిలో మాత్రం ఆడికృత్తిక ఉత్సవాలకు ఏర్పాట్లు**
**-అవగాహన లేని ఆగమశాస్త్ర సలహాదారులు!**
**-ఆడికృత్తిక జూలైలో, ఆగస్టులో రెండుసార్లు నిర్వహిస్తారట!**



శ్రీకాళహస్తి,జూలై 16 ప్రభాతవార్త:
ఊరంతా ఒక దారైతే, ఉలిపిరి కట్టిది మరో దారి అనట్లు, అక్టోబరు నెలలో సంక్రాంతి పండుగ చేసినట్లుగా జూలై నెలలో ఆడికృత్తిక మహోత్సవాలు నిర్వహిస్తున్నారు మన ఆలయాధికారులు, అర్చకులు. ఆరుపడి సుబ్రహ్మణ్యస్వామి దేవాలయాలకు నెలవైన తమిళనాడులో ఏ ఆలయంలోనూ జూలై నెల 20వ తేదీ ఆడికృత్తిక నిర్వహించడం లేదు. మరి శ్రీకాళహస్తిలో మాత్రం ఎందుకు ఆడికృత్తిక ఉత్సవాలు నిర్వహించాలను కొంటున్నారో అనేది భక్తుల సందేహం. శ్రీకాళహస్తీశ్వరాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా ఉత్సవాలు, నిర్మాణాలు, ధార్మిక కార్యక్రమాల నిర్వహణ అనుభవం, అవగాహనలేని అర్చకులతో సంప్రదాయాలకు తిలోదకాలిస్తున్నట్లు విమర్శలు వినబడుతున్నాయి. ప్రస్తుతం ఇక్కడ ఆడికృత్తిక నిర్వహణ పలు విమర్శలకు దారి తీసింది. తమిళనాడులోని తిరుత్తణిలో ఆడికృత్తిక మహోత్సవాలు ఆగస్టు 14 నుంచి 18 వరకు నిర్వహించుటకు ప్రకటించారు. అయితే శ్రీకాళహస్తిలో మాత్రం ఆడికృత్తికను జూలై 19,20 నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మూహూర్తం ఎవరు పెట్టారు? శ్రీకాళహస్తీశ్వరాలయంలో పూర్వం మిరాసి దారులతో ఉత్సవాలకు సంబంధించి చర్చించే వారు. వారు ఆగమ శాస్త్రం ప్రకారం ఖరారు చేసే వారు, క్షుణ్ణంగా ఏది చేయాలి? ఏది చేయకూడదనే అంశాలను అధికారులకు సూచించే వారు, నేడు ఆలయంలో అర్చకుల హవా సాగుతుంది. అయితే వారు అనుకున్నది కాగితం మీద రాసి మిరాసి దారి కుటుంబం నుంచి అభిషేకాలు నిర్వహిస్తున్న అర్చకుని వద్ద సంతకం పెట్టించుకొని నిర్ణయాలు తీసుకుంటున్నారు. దాంతో వివాదాలు,విమర్శలకు అవకాశం కలుగుతుంది. శ్రీకాళహస్తిలోని తమిళులు, నిత్యం సుబ్రమణ్యం స్వామిని ఆరాధించే వారు. ఈ ఏడాది రెండు సార్లు 'ఆడికృత్తిక జరుపుకోవాలా? అనే మీమాంశంలో ఉన్నారు. శ్రీకాళహస్తీశ్వరాల యంలోని ప్రధానార్చకులు ఉత్సవాలను ఖరారు చేసే సమయంలో ఇక్కడ చాలా వరకు తమిళ సంప్రదాయాల్ని కూడా పరిగణలోకి తీసుకొని నిర్ణయిస్తారు. కాబట్టి తమిళనాడులో ఆడికృత్తిక ఎప్పుడు నిర్వహిస్తున్నారో, శ్రీకాళహస్తిలో ఎప్పుడు నిర్వహించాలనే అంశంపై నిర్ణయం ఎందుకు తీసుకోలేదో తెలిజేయాలని భక్తుల కోరుతున్నారు. మరి అంతా ఏర్పాట్లు చేసిన తరువాత ఇప్పుడు అధికారులు కూడా నాలుక కరుచుకుంటున్నారు. దీనిపై వారిలో వారే మల్లగుల్లాలు పడుతూ, సుబ్రహ్మణ్యం స్వామికి ఈ మాసంలోనే కళ్యాణం చేయాలి, ఆగస్టు నెలల స్వామికి కళ్యాణం చేయకూడదని, కాబటి ఆడికృత్తిక కూడా జూలై నెలలోనే నిర్వహించాలి అనేది వారి వాదనగా వినబడుతున్నది. మరి ఇన్ని సంవత్సరాలు లేని ఆచార వ్యహారాలు, ఈ సంవత్సరం మాత్రమే ఎందుకొచ్చిందో తెలియాల్సి వుంది. మరి ఆగస్టు నెలలో మరో సారి నిర్వహిస్తారా? అనేది పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

# తప్పులు లేని ఓటర్ల జాబితా

- జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్

చిత్తూరు, జులై 16 ప్రభాతవార్త:
తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించాలని, దీనికోసం బూత్ లెవల్ ఆఫీసర్లు ఓటర్ల జాబితా రూపకల్పన, మార్పులు చేర్పులపై పూర్తి స్థాయి అవగాహన కలిగి వుండాలని జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్ పేర్కొన్నారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం బిఎల్‌ఓల శిక్షణా కార్యక్రమానికి డిఆర్‌ఓ మోహన్‌కుమార్ హాజరై మాట్లాడుతూ ఓటర్ల జాబితా రూపకల్పనలో బిఎల్‌ఓల పాత్ర కీలకమని, ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను అనుసరించి తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించాలన్నారు. అలాగే ఓటర్ల జాబితా ఇంటింటి పరిశీలనను



పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. ఒక కుటుంబంలోని వారందరు ఒకే చోట వుండేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఆయన సర్వే సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను బిఎల్‌ఓలకు వివరించారు. ఓటర్ల జాబితాలో చిరునామా, ఇతర వివరాల మార్పులు, చేర్పులకు సంబంధించిన నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. క్షేత్ర స్థాయి పరిశీలన, తగిన ధృవీకరణ పత్రాలను జత చేయాలన్నారు. సర్వేలో పారదర్శకంగా వ్యవహరించాలని, పొరబాట్లు చేస్తే చర్యలు తీవ్రంగా వుంటాయన్నారు. ఎన్‌ఓ సౌందర్‌రాజన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇఆర్‌ఓ, ఆర్డీఓ శ్రీనివాసులు, మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్, అసిస్టెంట్ కమీషనర్ ప్రసాద్, చిత్తూరు రూరల్ తహసిల్దారు కులశేఖర్, అర్బన్ తహసిల్దారు జయప్రకాష్, ఎలక్షన్ డిటి హిమగిరి, బిఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుపతి గంగమ్మ పేరిట 1.66కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లు



**కుప్పం, జులై 16 ప్రభాతవార్త** కుప్పం గ్రామదేవత శ్రీ తిరుపతి గంగమ్మ అమ్మవారి పేరిట కుప్పంలోని వివిధ బ్యాంకుల్లో 1.66కోట్ల మేర ఫిక్స్‌డ్‌డిపాజిట్లు ఉన్నట్లు ఆలయ ఛైర్మన్ బిఎంకె రవిచంద్ర పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆలయ ప్రాంగణంలో ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, కడ సభ్యులు డా॥ బిఆర్‌సురేష్‌బాబు, రాజ్‌కుమార్, కమిటీ సభ్యులు, స్థానిక నేతల సమక్షంలో ఆయన ఆలయానికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఆలయం తరపున 37.12లక్షల అప్పు ఉన్నట్లు తెలిపారు. అమ్మవారి ఆలయం ఎదుట ఉన్న స్థలం కొనుగోలుకు 52.38లక్షల విరాళాలు వచ్చాయన్నారు. అమ్మవారి ఆలయంకు వచ్చే భక్తులు పొంగళ్ల పెట్టే స్థలంకు సంబంధించి మొత్తం 88.70లక్షలు వ్యయం కాగా 4లక్షల లోటు ఉందన్నారు. 2016లో సిఎం చంద్రబాబు నాయుడు ఆలయంకు గాను 4.24కోట్ల విలువ చేసే 37 సెంట్ల స్థలాన్ని ఇచ్చారన్నారు. అమ్మవారికి 100గ్రాములబంగారం, సుమారు 800గ్రాములవెండి జాతర, అంతకుముందు సమకూరాయన్నారు. ఆలయ చరిత్రలో ఎన్నడూలేని విధంగా తాము జాతర నిర్వహణకు సంబంధించి 82వేల రూపాయలు మిగులు ఆదాయం చూపామన్నారు. ఐదేళ్ల వైకాపా పాలనలో ఏ సంవత్సరం ఎంత వసూలు అయింది, జాతర ఖర్చుల వివరాలు ఇంతవరకు వెల్లడించకపోవడం దారుణమని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ దాదాపు 8కోట్లతో ఆలయాన్ని పునర్నిర్మించనున్నట్లు తెలిపారు. ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ ఆలయంకు సంబంధించి వచ్చే భక్తులకు తగు వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమాల్లో స్థానిక కూటమి నేతలు, ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి..సంక్షేమ రథసారథి సిఎం చంద్రబాబు



- ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, జులై 16 ప్రభాతవార్త** రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమ రథసారథి సిఎం చంద్రబాబునాయుడు అని ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం కుప్పం పట్టణం 20వ వార్డు వజ్రవేలు శెట్టి వీధిలో ఆయన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్న ఘనత కూటమి ప్రభుత్వంకే దక్కుతుందన్నారు. 16342 పోస్టులో మెగా డిఎస్సీ, 62లక్షల మంది పిల్లలకు తల్లికివ దదనం, రైతులకు అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అలాగే ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతోందన్నారు. ఇప్పటికే అర్హులైన మహిళలకు దీపం 2.0 పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందించడంతో పాటు ఏటా మూడు సిలిండర్లు సైతం ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు మరలా ఊపందుకుంటున్నాయన్నారు. కుప్పంలో 1200కోట్లతో అభివృద్ధి పనులకు ఏడాది కాలంలోనే శ్రీకారం చుట్టామన్నారు. త్వరలోనే కుప్పం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు మొదలవుతాయన్నారు. ప్రజలు కూడా తమకు మేలు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. కార్యక్రమాల్లో మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ డా॥ సుధీర్, క్లస్టర్ ఇన్‌చార్జ్ సోమశేఖర్, కడ సభ్యుడు సతీష్, నేతలు ఆర్ముగం, మంజు, శివ, వేణుగోపాల్, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

## కెసి ఆస్పత్రిచే ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన సదస్సు

కుప్పంరూరల్, జులై 16 ప్రభాతవార్త



కుప్పం పట్టణంలోని ఎంఎఫ్‌సి ప్రభుత్వ వృత్తి విద్య కళాశాలలో బుధవారం కుప్పం కెసి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి అధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. పౌష్టికాహారం, స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డా॥ శిల్ప వివరించారు. డా॥ కొండారెడ్డి అధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు, మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సలహాదారు మహేష్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కేసుల్లో సత్వర పురోగతి సాధించాలి : డిఎస్పీ ప్రభాకర్

చౌడేపల్లి, జులై 16 ప్రభాతవార్త



కేసుల్లో సత్వర పురోగతి సాధించాలని పలమనేరు డిఎస్పీ దేగల ప్రభాకర్ అన్నారు. బుధవారం స్థానిక పుంగనూరు రూరల్(చౌడేపల్లి)సర్కిల్ పోలీస్‌స్టేషన్‌లో డివిజనల్ స్థాయి క్రైమ్ మీటింగ్‌ను నిర్వహించారు. ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను గురించి వివరించాలన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల స్నేహభావంతో మెలగాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, ఫోక్సో కేసుల్లో అప్రమత్తంగా వుండాలన్నారు. ప్రజలకు బాధ్యులుగా పనిచేసి వారికి చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా సైబర్ నేరగాళ్ళ పట్ల ప్రజలను అప్రమత్తంగా వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. యువతను మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రాలు, జనరద్దీ ఉన్న ప్రాంతాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. డివిజన్ స్థాయిలోని పోలీస్‌స్టేషన్‌లలో గల కేసులను గురించి చర్చించారు. అనంతరంరికార్డులనుపరిశీలించారు. డివిజన్‌పరిధిలోనిసర్కిల్‌ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలుపాల్గొన్నారు

## ముద్ద చర్మవ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండాలి

చౌడేపల్లి, జులై 16 ప్రభాతవార్త



పాడిపశువుల్లో సోకే ముద్దచర్మవ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండాలని పశువైద్యాధికారి పవన్‌కుమార్ అన్నారు. మండలంలోని పరికిదొన పంచాయతీ చిన్నకంపల్లిలో పశువులకు ముద్దచర్మవ్యాధులు సోకకుండా నివారణా టీకాలు వేశారు. ముద్దచర్మ వ్యాధి సోకడం వల్ల కల్గే అనర్థాలను రైతులకు వివరించారు. మండల వ్యాప్తంగా ఈనెల 11నుంచి 31వరకు టీకాలు వేస్తున్నట్లు వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. సిబ్బంది అనూషా, మౌనిక, రామకృష్ణా, పాడి రైతులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లు రద్దు

- సిపిఎం, సిపిఐ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్

చిత్తూరు, జులై 16 ప్రభాతవార్త:
రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, తగ్గిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం విద్యుత్ వినియోగంపై సర్దుబాటు ఛార్జీల పేరిట ప్రజలపై 842 కోట్ల రూపాయలు భారం మోపుతూ సదరన్, సెంట్రల్ పంపిణీ సంస్థలు చేసిన ప్రతిపాదనలు సత్వరం ఉపహరించుకోవాలని, అలాగే స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని సిపిఎం, సిపిఐ రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. జిల్లా సిపిఎం కార్యాలయంలో బుధవారం సిపిఎం, సిపిఐ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన సిపిఎం, సిపిఐ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసుకున్న సకీ ఒప్పందంను ప్రతిపక్షంలో వున్నప్పుడు వ్యతిరేకించి అధికారంలోకి వచ్చిన అనంతరం అదే ఒప్పందంను కొనసాగించి, స్మార్ట్ మీటర్ల ప్రక్రియను వేగవంతం చేయడం దుర్మార్గమన్నారు. ఈ విధానంను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని నాయకులు పిలుపునిచ్చారు. వామపక్షాల ఆధ్వర్యంలో మరోసారి రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ పోరాటం ప్రారంభమైందని చిత్తూరు జిల్లాలో జరిగే పోరాటానికి మద్దతు ఇవ్వాలని నాయకులు ప్రజలను కోరారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకుడు నాగరాజు, సిపిఎం నాయకులు గంగరాజు, నాయకులు బాలసుబ్రమణ్యం, జ్యోతిరావు, గోపినాథ్, దాసరి చంద్ర, మణి, వియయగౌరి, కుమారి, జమిలాబీ, దామోదరం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చుల బిల్లుల సత్వరం చెల్లింపు

- వైఎస్‌ఆర్‌టిఎ రాష్ట్ర కోశాధికారి రెడ్డిశేఖర్‌రెడ్డి డిమాండ్

చిత్తూరు, జులై 16 ప్రభాతవార్త:
ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల వైద్య ఖర్చుల బిల్లులను సత్వరం చెల్లించాలని వైఎస్‌ఆర్‌టిఎ రాష్ట్ర కోశాధికారి వి.రెడ్డిశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వ గుర్తింపు లేని ఆసుపత్రుల్లో వైద్య పరీక్షలు చేసుకున్న వారి బిల్లులు ప్రభుత్వం సడలింపుతో పాటు ఆమోదం కోసం గత సంవత్సరం ఆగస్టు నుండి 2 వేల బిల్లులకు పైగా కూటమి ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో వున్నాయన్నారు. ఆసుపత్రుల్లో ముందస్తుగా ఖర్చుపెట్టి ఆర్థికంగా, ఆరోగ్యపరంగా తీవ్ర ఇబ్బందులను ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్నారని, ఈ బిల్లుల చెల్లింపులో ఆర్థిక శాఖ తీవ్ర జాప్యం చేస్తోందని, సత్వరం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల హెల్త్ బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## నిత్యఅన్నదాన పథకానికి రూ.1 లక్ష విరాళం

కాణిపాకం, జులై 16 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో అమలు జరుగుతున్న శాశ్వత నిత్య అన్నదాన పథకానికి ఓ భక్తుడు బుధవారం లక్ష రూపాయల విరాళంగా అందజేశారు. ఈ మేరకు విశాఖపట్నంకు చెందిన శ్రీకాంత్ అనే భక్తుడు నిత్యఅన్నదాన పథకానికి ఒక లక్ష రూపాయలను డిడి రూపంలో విరాళంగా అందజేశారు. ఈ మొత్తంను దాత కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ఇఓ పెంచల కిషోర్‌కు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయ ప్రకారం స్వామి వారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిటెండెంట్ వాసు, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఇదిలా వుండగా కాణిపాకం ఆలయానికి అమరరాజా కంపెనీ వారు సుమారు 20 వేల రూపాయల విలువ గల బ్యాటరీ ఇన్‌వర్టర్లు విరాళంగా అందజేశారు. కంపెనీ ప్రతినిధులు వీటిని ఆలయ సూపరిటెండెంట్ వాసుకు అందజేశారు.

## పక్కాగా ఓటర్ల జాబితా రూపకల్పన

పాలసముద్రం, జులై 16 ప్రభాతవార్త:
ఎలక్షన్ కమీషన్ నిబంధనల మేరకు ఓటర్ల జాబితాను పక్కాగా రూపొందించడానికి ప్రతి బిఎల్‌ఓ కృషి చేయాలని తహసిల్దారు అరుణకుమారి పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎన్నికల డిటి మోహన్‌రాజా ఆధ్వర్యంలో బిఎల్‌ఓలకు శిక్షణా తరగతులు జరిగాయి. తహసిల్దారు మాట్లాడుతూ ఓటర్ల జాబితాకు సంబంధించి 32 సెక్షన్లు వున్నాయని, ఈ సెక్షన్లను బిఎల్‌ఓలు పూర్తిగా అవగాహన చేసుకుని ఆ మేరకు ఓటర్ల జాబితాను పక్కాగా రూపొందించడానికి పూనుకోవాలన్నారు. ఏడాదిలో జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబర్ నెలల్లో రూపొందించే ఓటర్ల జాబితాను బిఎల్‌ఓలు కచ్చితమైన సమాచారంను సేకరించాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎలక్షన్‌డిటిమోహన్‌రాజా, ట్రైనర్‌శ్యామ్‌కుమార్, కవిత, భువనేశ్వరీ, శివకుమార్, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో రైతు మృతి

పాలసముద్రం, జులై 16 ప్రభాతవార్త:
వ్యవసాయ పొలంలో విద్యుత్ షాక్‌కు గురై మండలం కమ్మపాళెం గ్రామంకు చెందిన యువ రైతు రాజశేఖర్ బుధవారం మృతి చెందాడు. మృతి చెందిన రాజశేఖర్ మృతదేహంకు ప్రభుత్వ విప్, జిడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. యువ రైతు రాజశేఖర్ కుటుంబంను తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా ఆదుకొంటోందని ప్రభుత్వ విప్, జిడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల దేశం ప్రధాన కార్యదర్శి శేఖర్‌రాజు, సీనియర్ నాయకురాలు ఇందిరమ్మ, అరుళ్‌నాదన్, నవీన్‌చౌదరి, పురుషోత్తంయాదవ్, సుబ్రమణ్యం, శేఖర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## భాస్కర్ నాయుడు మృతి పార్టీకి తీరని లోటు



ఎమ్మెల్యే డాక్టర్ థామస్

వెదురుకుప్పం, జులై 16 ప్రభాతవార్త : మండలంలోని గొడుగుచింత పంచాయితీ మాజీ సర్పంచ్ సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకులు పైడి భాస్కర్ నాయుడు మృతి పార్టీకి తీరని లోటని గంగాధర నెల్లూరు నియోజకవర్గం శాసన సభ సభ్యులు ప్రభుత్వం విప్ డాక్టర్ థామస్ అన్నారు. ఆకస్మికంగా గుండెపోటుతో మంగళవారం తెల్లవారుజామున మృతి చెందిన సమాచారం తెలిసి గొడుగుచింత గ్రామం చేరుకుని మృతదేహంకు పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి మృతికి కారణాలు తెలుసుకుని ప్రగఢ సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు మండల తెలుగు దేశం పార్టీ మాజీ అధ్యక్షులు మోహన్ మురళి, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు కిషన్‌చంద్, నాయకులు రాజా రెడ్డి, నరసింహ యాదవ్, మనోహర్ నాయుడు, వరప్రసాద్, రామకృష్ణా రెడ్డి, వరప్రసాద్, రజిని, కుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## విశ్రాంతి విద్యాశాఖ అధికారి గుండెపోటుతో మృతి

పూతలపట్టు, జులై 16, ప్రభాతవార్త



విశ్రాంతి విద్యాశాఖ అధికారి కృష్ణారెడ్డి ఆకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. కృష్ణారెడ్డి పూతలపట్టు, పెనుమూరు మండలం విద్యాశాఖ అధికారిగా సేవలందించారు. ఆయన పాఠశాలలకు ఎంతో కృషి చేసి ప్రజల వద్ద మన్ననలు పొందారు. బుధవారం ఉదయం సుమారు నాలుగున్నర గంటలకు ఆయన అతని స్వగ్రామంలో తుదిశ్వాస వదిలారు. మండలంలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు వైసీపీ నాయకురాలు గౌహతి సుబ్బారెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## ప్రతి ఇంటికి సీసీ కెమెరాలు అత్యవసరం

పుంగనూరు, జులై 16 ప్రభాతవార్త



నేర ప్రవృత్తి మారిపోయిన నేటి సమాజంలో ప్రతి ఇంటిలోనూ ఇంటి బయట సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సిఐ సుబ్బరాయుడు తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో బుధవారం జరిగిన సమావేశంలో సీఐ సుబ్బరాయుడు మాట్లాడారు. నేటి పరిస్థితుల్లో సీసీ కెమెరాలు నిత్యవసర భద్రత వస్తువుల్లో ఒకటిగా మారిందని తెలిపారు. ప్రజలంతా తమ గృహాలు, కాలనీల్లో సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. పట్టణంలో ప్రతి కోడెల్లోనూ పోలీసులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలపై నిఘా పెరిగి, సమర్థవంతంగా నియంత్రణ సాధ్యమవుతుందన్నారు.

## వృద్ధురాలి మెడలో చైన్ చోరీ

పుంగనూరు రూరల్, జులై 16, ప్రభాతవార్త



పట్టణంలో నలుగురు చూస్తుండగానే ఒక వృద్ధురాలు మెడలో గుర్తు తెలియని వ్యక్తులు చైన్స్ మ్యాచింగ్ చేసిన సంఘటన కలకలం సృష్టించింది. బుధవారం ఉదయం కట్టకింద పాళెంకు చెందిన భాగ్యలక్ష్మి (వయసు 70) ఇంటి ముందు నిలబడి ఉండగా, బైకుపై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని దుండగులు ఆమె మెడలో ఉన్న 24 గ్రాముల బంగారు గొలుసును లాక్కుని పరారయ్యారు. ఈ దాడిలో కిందపడిన ఆమెకు స్వల్ప గాయాలయ్యాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పట్టణంలోరోజు రోజుకీ పెరుగుతున్న చోరీలకు ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

## మరుగుదొడ్లు ఉపయోగించండి

పుంగనూరు రూరల్, జులై 16 ప్రభాతవార్త




ప్రజలందరూ తప్పనిసరిగా మరుగుదొడ్లు ఉపయోగించాలని మున్సిపల్ కార్మికులు విజ్ఞప్తి చేశారు. బుధవారం మీకందరికీ నమస్తే కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి సెప్టిక్ ట్యాంకులు నిర్మించుకోవాలని, డిస్లెడ్జింగ్ వాహనాలను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు తప్పనిసరిగా పీపీఈ కిట్లను ధరించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ర్యాలీ ద్వారా ప్రజల్లో పారిశుద్ధంపై అవగాహన కల్పించామని శానిటరీ ఇన్స్పెక్టర్ ముని వెంకటప్ప తెలిపారు.

## కోట్ల విలువ చేసే భూమి దురాక్రమణ

- కళ్ళు మూసుకున్న అధికారులు

పుంగనూరు, జులై 16, ప్రభాతవార్త



పుంగనూరుపలమనేరు రోడ్డులో కుమ్మరనత్తం ఐటీఐ కళాశాల సమీపంలోని హంద్రీనీవా కాలువపై కోట్ల విలువ చేసే భూమిని ఆక్రమించి కొందరు అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని, వీరికి అధికారులు కూడా వత్తాసు పలకడం దారుణమని బిజెపి నాయకులు ఆగ్రహించారు. స్థానిక సర్పంచ్, గ్రామస్తుల వినతుల మేరకు దురాక్రమిత ప్రాంతాన్ని బుధవారం ఉదయం సందర్శించిన నాయకులు అయుబ్ ఖాన్, నరసింహులు ఐటిఐ కళాశాల వద్ద జరుగుతున్న భూమి దురాక్రమణ వెల్లడించారు. సర్వే నంబరు 316లో 5 ఎకరాల భూమిలో సుమారు 1.70 సెంట్లు భూమిని ఆక్రమించారని వెల్లడించారు. అధికారులు వెంటనే స్పందించి స్థలాన్ని సర్వే చేసి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పట్టణం, మండల పరిధిలో రియల్టర్లు ప్రభుత్వ భూములను ఆక్రమించి విక్రయాలు చేస్తూ డబ్బులు దండుకుంటున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని పలు మార్లు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ చర్యలులేదన్నారు. కొంతమందిఅధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సహకరిస్తున్నారని ఆరోపించారు.

## విజయంలో ఇన్వెస్టిట్యూర్ వేడుకలు

చిత్తూరురూరల్, జులై 16 ప్రభాతవార్త:



చిత్తూరుపట్టణం, విజయం సిబిఎస్‌ఈ పాఠశాలలో విద్యాసంస్థల అధినేత డా.ఎం.తేజోమూర్తి అధ్యక్షతన ఇన్వెస్టిట్యూర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఓటింగ్ ద్వారా ఎంపికైన పాఠశాల క్యాబినెట్‌లోని సభ్యులు హెడ్‌బాయ్, హెడ్ గర్ల్, స్పోర్ట్స్ కెప్టెన్ తదితరులకు స్లాష్‌లు, బ్యాడ్జిలు ప్రధానం చేసి వారితో ప్రమాణస్వీకారం చేయించారు. అకడమిక్ డైరెక్టర్ డా.ఎం.తేజోమూర్తి విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు వుండాలని, ఎంపికైన వారు వారి విధులను నిర్వహించాలని పేర్కొన్నారు. అనంతరం యాజమాన్యం నిర్వహించిన పలు కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎస్ అఖిలారమేష్, శ్రీదేవి, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ పొడగింపు

చిత్తూరు, జులై 16 ప్రభాతవార్త:
వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంగళవారం జిఓఎంఎస్ నెం.77 జారీ చేసినట్లు సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్రిడిటేషన్లు అమలులో వున్న వర్కింగ్ జర్నలిస్టులందరు ప్రిమియం కింద రూ.1,250ను వెబ్‌సైట్ ద్వారా చెల్లించి లబ్ధిపొందవచ్చునని ఆయన తెలిపారు. ప్రీమియం చెల్లించిన జర్నలిస్టులు ఒరిజినల్ చలానా, రెన్యూవల్ చేయించుకున్న రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ జిరాక్స్ కాపీలను విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్‌లోని ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లోని 2వ ఫ్లోర్‌లో వున్న సమాచార పౌర సబంధాల శాఖ సంచాలకుల కార్యాలయంలో అందజేయాలని, జిల్లా స్థాయి జర్నలిస్టులు జిల్లా కేంద్రంలోని సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో అందజేయాలని ఆయన తెలివారు.

## కన్నులు చాలవే సీతారాముల వైభోగం చూడ...!



కొలింపల్లి(చౌడేపల్లి), జులై 16 ప్రభాతవార్త ఆది దంపతులు సీతారాముల కళ్యాణం అతైంత వైభవంగా జరిగింది. అభయాంజనేయస్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవాన్ని పురష్కరించుకొని దాత భజంత్రీనారాయణప్ప ఆధ్వర్యంలో వేదపండితులు సత్యనారాయణశర్మచే సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండుగలా నిర్వహించారు. ఉదయాన్నే ఆలయాలను వివిధ రకాల పుష్పాలతో అలంకరించి, అభయాంజనేయస్వామికి విశేషాభిషేకం, అలంకరణగావించారు. ఆలయం వద్ద నిర్వహించిన గానకచ్చేరి భక్తులను అలరించింది. విశేష సంఖ్యలో తరలి వచ్చిన భక్తులకు అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు.

## రోడ్డు నిబంధనలను పాటించకుంటే చర్యలు

చౌడేపల్లి, జులై 16 ప్రభాతవార్త




రోడ్డు భద్రతా నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ నాగేశ్వరరావు హెచ్చరించారు. చౌడేపల్లి-పుంగనూరు ప్రధాన రహదారి బోయకొండ ఆర్చివద్ద వాహనాలను తనిఖీ చేసారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదన్నారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్లు ధరించాలన్నారు. ఆటోలు ఓవర్‌లోడ్‌తో ప్రయాణించరాదన్నారు. ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన శిక్షలుం టాయన్నారు.

## చెత్తసంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపిడిఒ



**శాంతిపురం, జులై 16 ప్రభాతవార్త** మండలంలోని దండికుప్పం గ్రామంలో ఉన్న చెత్త సంపద తయారీ కేంద్రాన్ని ఎంపిడిఒ పిఆర్‌కుమార్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా వర్మీతయారీని పరిశీలించి రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. దండికుప్పం గ్రామంలో ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రాన్ని మోడల్‌గా రూపొందిస్తామన్నారు. బోర్డుల ఏర్పాటు, నీటి వసతి, మొక్కలు నాటడం, విద్యుత్, రోడ్డు, కోనేరు అభివృద్ధి పనులు చేపడ్తామన్నారు. కెనమాకులపల్లి, శివరాంపురం, రాళ్లబూదుగూరు, దండికుప్పం గ్రామాల్లో వర్మీ కంపోస్ట్ తయారీ ప్ర క్రియ చేస్తున్నామన్నారు. ప్రస్తుతం 1500కిలోల వర్మీకంపోస్ట్ తయారీకి అవకాశం ఉందన్నారు.

## సిపిఐ 14వ మహాసభలను జయప్రదం చేయండి

**తిరుచానూరు, జులై 16, ప్రభాతవార్త** భూమికోసం భుక్తికోసం పేదల విముక్తి కోసం వందేళ్ళ చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ తిరుపతి నగర 14వ మహాసభలు ఈనెల 18వ తేదీన ఆటోనగర్లో నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. తిరుచానూరులో భారత కమ్యూనిస్టు పార్టీ తిరుపతి నగల మహాసభల కరపత్రాలను పార్టీ సభ్యులతో కలిసి విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పేదలకు అండగా కార్మికుల హక్కులు కాపాడటంలో పేదలను సమీకరించి సంఘాలు పెట్టి సమస్యలను పరిష్కారంలో వీరోచితమైన పోరాటాలు చేసిందని గుర్తు చేసారు. ఆ రకంగా ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించడంలో పౌర హక్కులు కాపాడటంలో ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా కాలనీలా అభివృద్ధి కోసం కార్మిక హక్కులు కాపాడటం కోసం అనేక పోరాటాలను భారత కమ్యూనిస్టు పార్టీయే అని ఆయన అన్నారు. .ఈ ఆటో నగర్ లో జరిగే నగర మహాసభలకు సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ నారాయణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామకృ ష్ణ కార్యదర్శి వర్గ సభ్యులు కాంగ్రెస్ రెడ్డి జిల్లా నాయకులు ఈ యొక్క మహాసభల్లో పాల్గొంటున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుచానూరు పార్టీ కార్యదర్శి ఎంఆర్ పల్లి శ్రీనివాసులు, కనకరాజు, పర్వీన్, నగేష్, వెంకటేష్, దామినేడు శ్రీనివాసులు, దుర్గారావు, మీరా సాహెబ్ వెంకటరత్నమ్మ, శ్రీనివాసులు, విష్ణు ప్రియ తదితరులు పాల్గొన్నారు.

## రేపటితో ముగియనున్న వెబ్ ఆప్షన్ల ప్రక్రియ

తిరుపతి విద్య, జులై 16 ప్రభాత వార్త:
ఏపీ ఈఏపి సెట్ 2025కు సంబంధించి ఇంజనీరింగ్ వెబ్‌ఆప్షన్ల ప్రక్రియ శుక్రవారంతో ముగియనుంది. ఈనెల 13వ తేదీ నుంచి కొనసాగుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఇప్పటికే జిల్లాలో సుమారు 19వేల మందికిపైగా వెబ్ ఆప్షన్ల ప్రక్రియను పూర్తి చేశారు. మరో రోజు మాత్రమే వెబ్‌ఆప్షన్లకు అవకాశం ఉండటంతో విద్యార్థులు అప్రమత్తం కావాలని అధికారులు సూచిస్తున్నారు. ఈనెల 19వ తేదీన ఒక రోజు మాత్రమే వెబ్ ఆప్షన్ల మార్పుకు అవకాశం ఉండనుంది. 22 వతేదీన సీట్ల కేటాయింపు ప్రక్రియ పూర్తి కానుంది. అలాగే ఐసెట్ వెబ్ ఆప్షన్ల ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. ఈనెల 21వ తేదీవరకు ఆప్షన్ల ఎంపికకుఅవకాశంఇచ్చినఅధికారులు, 22న వెబ్‌ఆప్షన్ల మార్పు, 25న సీట్ల కేటాయింపు చేపట్ట నున్నారు.

## తుమ్మలగుంట అభివృద్ధికి దొడ్ల అడ్డంకులు!




తెలుగుతమ్ముళ్ల ఆవేదన

**తిరుపతి కలెక్టరేట్, ప్రభాతవార్త :** తుమ్మలగుంటకు చెందిన గత వైసీపీ నేత, నేటి టీడీపీ నేత దొడ్ల కరుణాకర్‌రెడ్డి తుమ్మలగుంట అభివృద్ధికి నిరంతరం అడ్డంకులు పెడుతున్నట్లు కూటమి నేతల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో చెవిరెడ్డికి అండగా ఉంటూ హాథీరాంజీ మఠం భూముల్లో తనదైన శైలిలో రాజకీయం చేసేవాడు. అనంతరం కూటమి అధికారంలోకి రాక మునుపు ఓ నెలకు ముందు వైసీపీ నుంచి దొడ్ల కరుణాకరరెడ్డి టీడీపీ తీర్థం పుచ్చుకుని ఎమ్మెల్యే నానికి దగ్గరయ్యాడు. అయితే తుమ్మల గుంట అభివృద్ధిని కరుణాకరరెడ్డి అడ్డుకుంటూ వైసీపీ పార్టీకి పరోక్షంగా పనిచేస్తున్నట్లు కూటమి నేతలు వాపోతున్నారు. దొడ్ల టీడీపీ నేతా లేకుంటే వైసీపీ నేతా...? అన్నది అర్థంకావడం లేదని కూటమినేతలు తలలుపట్టుకుంటున్నారు. గ్రామంలోని తార్లపల్లె, బిరుదాల, రాజా నాయుడు, రాధారాయల్ ఆ నాలుగు కుటుంబాల జోక్యంతో తుమ్మల గుంటలో తెలుగుదేశం పార్టీ రోజు రోజుకు బలోపేతం అవుతోందని టిడిపి నేతలు పేర్కొంటున్నారు. దొడ్ల కరుణాకరరెడ్డిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కూటమి నేతలు, ప్రధానంగా టీడీపీ నేతలు, కార్యకర్తలు, మహిళా నేతలు, ఆ నాలుగు కుటుంబాలు ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేస్తున్నారు.



## యస్వీయూలో పుస్తకావిష్కరణ

తిరుపతి విద్య, జూలై 16 ప్రభాత వార్త

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని వైస్ ఛాన్సలర్ కార్యాలయంలో బుధవారం యస్వీయూలో తెలుగులో పిహె.డి.చేసి, ముద్రించిన పరిశోధన గ్రంథాన్ని ఉపకులపతి ఆచార్య అప్పారావు ఆవిష్కరిం చారు.తిరుపతిలో నిఘా విభాగంలో పనిచేస్తున్న డా సింగమాల చంద్రయ్య యస్వీయూ ఓ ఆర్ ఐ లో పిహె.డి. పూర్తిచేశారు.వారు రాసిన"రాచపూటి రమేష్ సాహిత్యం పరిశీలన" గ్రంథాన్ని వి. సి.ఆవిష్క రించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తి పనులు చేస్తూ జీవనం సాగించే వారి జీవికాలు ఇప్పటికీ పెద్దగా మారలేదని,వారి బతుకులను వర్ణిస్తూ ఎన్నో కథలు,నవలలు వచ్చాయన్నారు.జౌళి శాఖలో అధికారిగా పనిచేసే రాచపూటి రమేష్ చేనేత వృత్తికారుల జీవితాన్ని వివరిస్తూ రాసిన కథలపై పరిశోధన చేసిన డా చంద్రయ్య ఆ గ్రంథాన్ని పుస్తకం రూపంలో తీసుకురావడం అభినందనీ యమన్నారు.వారు మరెన్నో పుస్తకాలు రాయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రంథకర్తతో పాటు ఓ ఆర్ ఐ డైరెక్టర్ ఆచార్య పి.సి. వెంకటేశ్వర్లు,డిప్యూటీ రిజిస్ట్రార్ చంద్రయ్య, అసిస్టెంట్ రిజిస్ట్రార్ పుష్పాలత,డా నారాయణ,అసిస్టెంట్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం, డా నారాయణ గౌడ్, నిఘా విభాగం అధికారి వెంకటేశ్,సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవడమే టిడిపి ప్రభుత్వ ధ్యేయం

నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్



**నిండ్ర, జూలై 16 ప్రభాతవార్త :** రైతులకు రుణ సదపాయం కల్పించి ఆదుకోవడమే టిడిపి ప్రభుత్వ ధ్యేయమని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ తెలిపారు.బుధవారం మండల కేంద్రంలో పిఏసియస్ భవనంలో పేరం వెంకటేశ్వరరావు పిఏసియస్ చేర్మన్ పదవీ ప్రమాణ స్వీకారం,నగరి ఎమ్మెల్యే సమక్షంలో ఘనంగా జరిగింది. ఆయన మాట్లాడుతూ రైతులకు సహాయ,సహకారాలు అందించడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. పిఏసియస్ బోర్డు మెంబర్లుగా శివలింగం,పెరుమాళ్ళురెడ్డి పదవీ ప్రమాణం స్వీకారం చేసారు.కార్యక్రమంలో మాజీ శ్రీశైలం ట్రస్టు బోర్డు చేర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి,నగరి నియోజకవర్గం జనసేన ఇన్చార్జీ నెరుపుల మహేష్,రాష్ట్ర యస్సి సెల్ ఉపాధ్యక్షులు ధశరధ వాసు నాయకులు చినబాబు,వెంకటేశర్లు చౌదిరి,రవినాయుడు,విజయ్కుమార్, మనోహార్నాయుడు,నాగభూషణంరాజు, రామూర్తినాయుడు,పరదేశి,దేవనేషన్,ప్రసన్నకుమార్,భాస్కర్,మరళీనాయుడు,ఆనందరాజు,బాబుయాదవ్ ,రఘుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల ఏర్పాటుతో నిరుద్యోగులకు ఉపాధి



**శ్రీకాళహస్తిరూరల్, జూలై 16 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మండలంలో పరిశ్రమల ఏర్పాటుతో నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి అవకాశం కల్పించిన ఘనత బొజ్జల కుటుంబానికే దక్కిందని బుధవారం శ్రీకాళహస్తి మండలంలోని మద్దిలేడు, గుంటకింద పల్లి గ్రామాల్లో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాల్లో తెలుగుదేశం నేతలు ఇంటింటికి వెళ్ళి వివరించారు.ఈ మేరకు శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడు ప్రజలకు వివరిస్తూ గతంలో బొజ్జలగోపాలకృష్ణారెడ్డి శ్రీకాళహస్తి మండలంలోని ల్యాంకో,స్పాంజి ఐరన్లాంటి భారీ పరిశ్రమలను సాధించారని, నేడు ఆయన తనయుడు ఈ ప్రాంతాల్లో భారీ పరిశ్రమలతో యువకులు ఉపాధితో సంపన్నులౌతున్నారని వివరించారు. సాధించిన ప్రగతిని వివరిస్తూ కరపత్రాలను పంపిణి చేసారు.ఈ కార్యక్రమాల్లో రంగినేని చెంచయ్యనాయుడుతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు అక్షింతల కృష్ణయాదవ్, బత్తిరెడ్డి, కామేష్ యాదవ్, జగదీశ్వరరెడ్డి, దొరైరాజ్రెడ్డి, జగన్నాధం నాయుడు, తాటిపర్తి రవీంద్రనాథ్రెడ్డి, రేవిళ్ళ రమేష్,బ్రాహ్మణపల్లి కృష్ణం నాయుడు, కె.మునిరెడ్డి, యాచేంద్ర యాదవ్, రాధాకృష్ణయ్య, చరణ్,ఈశ్వర్రెడ్డి, బత్తెయ్య, సుదర్శనం రెడ్డి, విశ్వనాధం,శేఖర్,శ్రీనివాసులు,క ఉమార్, మునిరెడ్డి తదితరులు హాజరయ్యారు.

## ఎంఎల్సికి శివయ్య తీర్థ ప్రసాదాలు



**శ్రీకాళహస్తి, జూలై 16 ప్రభాతవార్త** బిజెపి ప్రముఖులు ఎంఎల్సి సోమూ వీర్రాజుకు బుధవారం విజయవాడలో శివయ్య తీర్థ ప్రసాదాలను రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి ఐతా మురళీకృష్ణ అందించారు. మాజీ బిజెపి అధ్యక్షుడుగా ప్రస్తుతం ఎంఎల్సిగా ఎంపికైన సోమూ వీర్రాజును కలసి శ్రీకాళహస్తీశ్వరుని తీర్థ ప్రసాదాలను అందించి దుశ్శాలువతో సత్కరించారు. అలాగే ప్రస్తుత పార్టీ అధ్యక్షుడు మాధవ్ను కూడా కలసి శుభాకాంక్షలను తెలిపారు.

## సామాన్యకార్యకర్తకు కూడా అండగా ఉంటాం:



**శ్రీకాళహస్తిరూరల్, జూలై 16 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి తెలుగుయువత నాయకుడు వీరిశెట్టి సుబ్బరాయల్ జన్మదిన సందర్భంగా మండలంలోని ఊరందూరు గ్రామంలోని తన స్వగృహంలో శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్రెడ్డి సత్కరించారు. సామాన్య కార్యకర్తకు కూడా అందుబాటులో ఉంటానని ప్రకటించిన శాసనసభ్యుడు ఎవరి జన్మదినమైనా శుభాకాంక్షలు తెలుపుతూ వారిని ప్రోత్సహిస్తున్నారు.ఈ నేపధ్యంలో బుధవారం ఊరందూరులోని తన కార్యాలయంలో సుబ్బురాయల్ను సన్మానించారు. కేక్కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండల నాయకులతో పాటు మాజీ శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి చైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడు పాల్గొన్నారు.

## దేశం కార్యకర్తకు నివాళులు



**శ్రీకాళహస్తిరూరల్, జూలై 16 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మండలం గంగల పూడి గ్రామంలో సీనియర్ తెలుగు దేశం నాయకుడు దత్తలూరు శంకర్నాయుడు ఆకస్మి కంగామరణించారు. బుధవారం గంగల పూడి గ్రామానికిశ్రీకాళహస్తిశాసనసభ్యుడు బొజ్జల వెంకటను ధీం రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి వెళ్ళి కుటుంబాన్ని ఓదార్చారు.కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.పార్థీవదేహానికి పూలమాలలువేసినివాళులర్పించారు.ఆమెతోపాటు చెంచయ్య నాయుడు ఉన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి: శ్రీకాళహస్తి పేరు నిలబెట్టాలి



**శ్రీకాళహస్తి, జూలై 16 ప్రభాతవార్త** యువకులు చదువులతోపాటు క్రీడల్లో కూడా ఆసక్తిని పెంపొందించుకోవాలని తెలుగుయువత నాయకుడు సత్రవాడ ప్రవీణ్ అన్నారు. బుధవారం ఆయన పానగల్కు చెందిన యువకులకు క్రీడా కిట్లను అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు.క్రీడాకారులుగా రాణిస్తే వారిలో శరీరక సౌష్టవంతో పాటు పాజిటివ్ ఆలోచనలు ఉంటాయన్నారు.ఈ సందర్భంగా అయ్యంగార్ వీధికి చెందిన యువతకు వాలీబాల్ కిట్లను అందించారు.

## ఎన్టిఆర్ నగర్ గంగమ్మకు సారె అందించిన బియ్యపు



**శ్రీకాళహస్తి, జూలై 16 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలోని ఎన్టిఆర్ నగర్,కొండమిట్ట లో వెలసిన గంగమ్మ ఆలయంలో బుధవారం జాతరను అంగరంగంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి అమ్మవారిని ప్రజలు భక్తి శ్రద్దలతో ప్రతిష్టించారు. ఉదయం నుంచి ఎన్టిఆర్నగర్ వాసులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. మొక్కులు తీర్చుకున్నారు.ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అమ్మవారికి 'సారె అందించారు.' ఆ ప్రాంత ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.ఇక్కడజాతరను సిపిఐ నాయకుడు జనమాల గురవయ్య సారధ్యంలో 20 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. వారికి అమ్మవారి తీర్థ ప్రసాదాలనుఅందించారు. ఆయనతో పాటుమాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు,సాధనమునస్వామిరాయల్, మైనారిటి సెల్నాయకులు పఠాన్ ఫరీద్ఖాన్, జుంలేషా, పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది!

**శ్రీకాళహస్తిరూరల్, జూలై 16 ప్రభాతవార్త**



గిరిజన సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని గిరిజనుల సంక్షేమానికి వారి విద్యకు ప్రత్యేక గురుకులాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. బుధవారం ఏర్పేడు మండలం బత్తినాయ్య గిరిజన కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. మండల పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా హాజరైన శాసనసభ్యుడు సుధీర్రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి కాలం నుంచి గిరిజన సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్నామని వివరించారు. గతంలో గిరిజనులకు సమాజంలో ప్రత్యేక గుర్తింపు కల్గించుటకు వారికి ఆర్థిక స్వయం పతిపత్తి కల్పించుటకు వారికి గిరిజనసంక్షేమ కార్పొరేషన్ నుంచి భూములను ఇప్పించామన్నారు. వాటి అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందించామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు.అందరికి పెన్షన్లు అందుతున్నాయా? అందరికి రేషన్ సక్రమంగా అందుతున్నాయా? అని ఎంఎల్ఏ అడిగారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాశ జరిపారు. ఈకార్యక్రమాల్లో దనంజయులునాయుడు పున్నారావు,మోహన్నాయుడు, చంద్రారెడ్డి,రవినాయుడు, ప్రసాద్నాయుడు,మహేష్రెడ్డి, దొరస్వామి, బాలాజిరెడ్డి, హంస,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థాలు కాలువల్లో వేయవద్దు



**రేణిగుంట జూలై 16 ప్రభాతవార్త** ప్లాస్టిక్, చెత్తాచెదారం కాలువలు వేయవద్దని ఆరోగ్య సబ్ యూనిట్ అధికారి వెంకటయ్య, హెల్త్ సూపర్వైజర్ కామరాజు సంయుక్తంగా తెలియజేశారు. రేణిగుంట పంచాయతీలోని బిస్మిల్లా నగర్, బాలాజీ కాలనీ, భగత్ సింగ్ కాలనీ తదితర ప్రాంతాలలో వెంకటయ్య, కామరాజు బుధవారం వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చంద్రమోళి ఆదేశాల మేరకు పర్యటించారు. కాలువల్లోని పేరుకుపోయిన మురుగును పంచాయతీ సిబ్బంది ద్వారా తొలగింపజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలువల్లో ఏర్పడిన మురుగు నీటి నిల్వలలో దోమలు లార్వా రూపంలో గుడ్లను పెడతాయన్నారు. ఒక దోమ కొన్ని వందల దోమలను సృష్టిస్తుందన్నారు. దోమల వల్ల అనేక రకాల అంటూ వ్యాధులు సంక్రమిస్తాయని తెలిపారు. ముఖ్యంగా మలేరియా, బోధకాలు, డెంగ్యూ తదితర విష జ్వరాలు దోమల వల్ల ప్రబలే అంటురోగాలన్నారు. కార్యక్రమంలో పంచాయితీ పారిశుద్ధ్య మేస్త్రి వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్లు గిరి, రాఘవేంద్ర, పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు..

## దుర్గసముద్రంలో ధర్మరాజస్వామి ఉత్సవాలు ప్రారంభం





**తిరుపతిరూరల్, జూలై 16 ప్రభాతవార్త:** తిరుపతి రూరల్ మండలం దుర్గసముద్రం గ్రామ పంచాయతీలో వెలసిన ధర్మరాజుల ఆలయంలో శ్రీద్రౌపతి సమేత ధర్మరాజస్వామి మహాభారత ఉత్సవాలు గురువారం నుండి ప్రారంభం కానున్నాయని ఆలయ ధర్మకర్త, గ్రామ సర్పంచ్ మిట్టపాళ్యం ప్రసాద్రెడ్డి తెలిపారు. శ్రీద్రౌపతి సమేత ధర్మరాజస్వామి మహాభారత ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ ఆవరణలో చలువ పందిళ్లు, కాంతులు వదజల్లే ప్రత్యేక విద్యుత్ అలంకరణ చేసారు. మహాభారత ఉత్సవాలు ఈనెల 17 నుండి ఆగష్టు 4వ తేదీ వరకు జరగనున్నాయని తెలిపారు.ప్రతిరోజు మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు బాగవతారని రాణిరెడ్డి హరికథ, శ్రీవేంకటేశ్వర కళానాట్య మండలిచే ప్రతిరోజు నాటకాలు జరుగుతాయని తెలిపారు. ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త ప్రసాదరెడ్డి తెలిపారు.

## క్షయవ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

తిరుపతిరూరల్, జూలై 16 ప్రభాతవార్త:



క్షయవ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సెంట్రల్ టి.బి. డివిజన్ డిప్యూటీ కమీషనర్ డాక్టర్ భవానీ సింగ్ కుష్వా సూచించారు. తిరుపతిరూరల్ మండలం వెంకటపతినగర్లో క్షయవ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించి, వ్యాధిగ్రస్తులకు మందులు పంపిణి చేసారు. వెంకటపతినగర్ గ్రామ సర్పంచ్ చిన్నియాదవ్ (సుబ్రమణ్యంయాదవ్) ఆధ్వర్యంలో క్షయవ్యాధిపై అవగాన కల్పించారు. క్షయవ్యాధి సోకినవారిలో దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం వంటి లక్షణాలతో పాటు రాత్రిపూట చెమటలు పడుతుండటం, కఫంలో రక్తం వంటి లక్షణాలు రెండు వారాలకు మించి ఉంటాయని తెలిపారు. క్షయవ్యాధికి అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో మందులు ఉచితంగా అందిస్తారని తెలిపారు. ఈ మందులను 6నెలలు నుంచి 8నెలలు వరకు క్రమం తప్పకుండా వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ధీరజ్, డాక్టర్ శైలజ, డాక్టర్ ఉదయ్శ్రీ, ధర్మారావు, కె.ధనలక్ష్మీ, అంజన్భాయ్, గంగాదాస్ పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని

ద్విచక్రవాహనాల విద్యార్థులకు జరిమానా , తిరుపతిజిల్లా ఆర్టీఓ మురళీమోహన్



**తిరుపతి రవాణ, జూలై 16ప్రభాతవార్త:** తిరుపతిలో ఇంజనీరింగ్ ,ఎంబిఎ,ఎంసిఎ ,డిగ్రీ ఉన్నతచదువు చదువుకుంటూ మోటారువాహనాలను నడిపే వారే నిబంధనలు పాటించడం లేదని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, సెల్ఫోన్ మాట్లాడుతూ,ర్యాష్డ్రైవింగ్ చేస్తున్న వారిని 40మందిపై కేసులు నమెదు చేయడం జరిగిందని తిరుపతి జిల్లా రవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ తెలిపారు. ముఖ్యంగా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఈ వాహనాల తనిఖీల్లో పట్టుబడటం విశేషమన్నారు. బుధవారం సాయంత్రం ఆర్టీవో మురళీమోహన్రావు సారథ్యంలో ఎంవిఐలు అతికానాజ్, శ్రీనివాసరావు ఈ ద్విచక్రవాహనాల నడిపేవారిని తనిఖీ చేశారు. వీరిలో 40మంది వరకు కనీసం నిబంధనలు పాటించకుండా, లైసెన్స్లు లేకుండా,త్రిపుల్రైడింగ్ వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించారు. ద్విచక్రవాహనదారులపై ఆపరాధరుసుంగా 50వేల రూపాయలు వసూలు చేయడం జరిగిందన్నారు. మొదటిసారి నిబంధనలు అతిక్రమించిన వారికి జరిమాన వసూలుచేశామని, మళ్ళీ రెండవసారి ఇలాంటి మోటారువాహనాల నిబంధనలు అతిక్రమిస్తే న్యాయస్థానంలో విచారణ చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. వేగపరిమితులకు కట్టుబడి వాహనాలు నడపాలని, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని రవాణా కార్యాలయంలో కౌన్సెలింగ్తో హితవు చేశారు.

## ఆయుర్వేద వైద్యుడు భాస్కర్రావుకు



**తిరుపతి రవాణ, జూలై 16ప్రభాతవార్త:** తిరుపతికి చెందిన ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ భాస్కర్రావుకు అంకితభావ వైద్యసేవలకు కేంద్ర ఆయుష్శాఖ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నాడు. ఈ అవార్డును ఆయన ఇటీవల న్యూఢిల్లీలో కేంద్ర ఆయుష్శాఖ మంత్రి ప్రతాప్రావు జావేద్ చేతులమీదుగా అందుకోవడం ఆయన అనుచరులు, అభిమానులు, సన్నిహితులు ,విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.గత 35సంవత్సరాలుగా ఆయన ఆర్సమొలలు, ఫిస్టులాలు క్షామసూత్ర విధానం ద్వారా దాదాపు 15వేలకుపైగా శస్త్రచికిత్సలు చేశారు. డాక్టర్ భాస్కర్రావు ఆంగ్లంలో రాసిన ఐదు ఆయుర్వేదం పుస్తకాలు ప్రజా బాహుళ్యంపొందాయి. వెయ్యికిపైగా జాతీయఅంతర్జాతీయ సమ్మేళ్ళనాల్లో పాల్గొని ఆయుర్వేదంపై పరిశోధన పత్రాలను సమర్పించారు.

## శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

చంద్రగిరి, జూలై 16 ప్రభాతవార్త:



చంద్రగిరి గ్రామదేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కె.మమత మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ, తిరుపతి డివిజన్ తనిఖీదారు పి.ఫణిరాజశయన పర్యవేక్షణలో హుండీ ఆదాయాన్ని లెక్కించినట్లు వెళ్ళడించారు. సప్తగిరి గ్రామీణ బ్యాంక్, పోలీసులు, రెవెన్యూ, ఆలయ సిబ్బంది సమక్షంలో హుండీ ఆదాయాన్ని లెక్కించినట్లు తెలిపారు. మొత్తం 112 రోజులకు రూ.8,16,473/-లు ఆదాయం వచ్చినట్లు ఆమె తెలిపారు.

## అక్రమ కేసులపై న్యాయపోరాటం చేస్తా..!

వైసిపి లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి



**రామచంద్రాపురం, జూలై 16 ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులపై న్యాయపోరాటం చేస్తానని పార్టీ లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం విజయవాడలో చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆయన కలిశారు. ఈ సందర్భంగా ఆయనను మోహిత్ రెడ్డి దుశ్శాలువలుతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కోర్టు నుండి హైకోర్టు వరకు న్యాయపరమైన సలహాలు, సూచనలు కార్యకర్తలకు అందజేస్తానన్నారు. పార్టీ పటిష్టతకు కార్యకర్తలతో కలసి కష్టపడి పనిచేస్తానన్నారు. ప్రతి కార్యకర్తకు న్యాయపరంగా అండదండలు అందిస్తానన్నారు.

## తిరుపతిలో మినిస్టర్ వైట్,ఓట్టో స్టోర్స్ ప్రారంభం.



**తిరుపతి విద్య జూలై 16 ప్రభాత వార్త** చెన్నైకి చెందిన ప్రముఖ భారతీయ బ్రాండ్ మినిస్టర్ వైట్, భారత దేశంలో ధోతీలను ధరించే సంప్రదాయాన్ని పునరుద్ధరిస్తూ,తన 48వ ఎక్స్క్లూసివ్ బ్రాండ్ ఔట్లెట్ (ఈబీఓ)ను బుధవారం ఉదయం తిరుపతి గాంధీ రోడ్డులో ప్రారంభించింది. దీంతో నగరంలో ఈ స్టోర్ల సంఖ్య రెండుకు చేరింది. అదేవిధంగా,నగరంలోని ఎయిర్ బైపాస్ రోడ్డులో ఇదే సంస్థకు చెందిన ఓట్టో మెన్స్ వేర్ స్టోర్ ను బుధవారం సాయంత్రం ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈఓ పోతిరాజ్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు,టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మినిస్టర్ వైట్ బ్రాండ్కు చెందిన ఓట్టో క్లోతింగ్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్,సీఈఓ పోతిరాజ్ మాట్లాడుతూ,రెండేళ్లుగా ఎయిర్ బైపాస్ రోడ్డులోని తమ మొదటి స్టోర్ ద్వారా తిరుపతిలో ఎంతో ఆదరణ లభించిందన్నారు.ఆ ప్రోత్సాహంతోనే గాంధీ రోడ్డులో రెండో స్టోర్ను ప్రారంభించామని తెలిపారు.తమకు అండగా నిలిచిన వినియోగదారులకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఓట్టో చీఫ్ బిజినెస్ ఆఫీసర్ వర్ష పోతి శివశంకరన్ మాట్లాడుతూ ఓట్టో బ్రాండ్ స్టైలిష్, సౌకర్యవంతమైన పురుషుల దుస్తుల శ్రేణితో లక్షలాది వినియోగదారులను ఆకర్షిస్తోందన్నారు. పాన్ఇండియా సినిమా నటుడు దుల్కర్ సల్మాన్ దశాబ్ద కాలంగా తమ బ్రాండ్ అంబాసిడర్గా ఉన్నట్టు తెలిపారు.సమస్త ప్రతినిధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ వర్కర్స్ నూతన సమితి ఏర్పాటు

**తిరుచానూరు, జూలై 16, ప్రభాతవార్త :** తిరుచానూరు పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి వారికి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. తిరుచానూరు గ్రామపంచాయతీ వర్కర్స్ జనరల్ బాడీ బుధవారం ఉదయం నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తిరుచానూరు గ్రామం మేజర్ పంచాయతీ. ఇందులో పారిశుద్ధ్య కార్మికులు 120 మందికిపైగా పనిచేస్తున్నారు. వీరికి కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేవని దుయ్యబట్టారు. పంచాయతీ కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం లేదని సుప్రీంకోర్టు చెప్పిన విధంగా ఒక కుటుంబం బ్రతికి బట్ట కట్టాలి అంటే కనీసం 26 వేల రూపాయలు ఉండాలి అని చెప్పినా అది అమలు కావడం లేదని ఆక్రోశించారు. సమావేశంలో ఏఐటీయూసీ నాయకులతో పాటు పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు మునికృష్ణయ్య, శ్రీనివాసులు, ప్రసన్న విజయ్, హరిబాబు,భాను, ప్రకాష్, గంగయ్య, చంద్రకళ మాతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## చంద్రశేఖర్కు శంకర్ యాదవ్ ఘన సన్మానం



**తిరుపతి కలెక్టరేట్, జూలై 16 ప్రభాతవార్త :** చిత్తూరు జిల్లా కోర్డుల సముదాయ భవనంలో ఉన్న మొదటి అదనపు జిల్లా కోర్టు ఏపీపీగా మద్దిపట్లపల్లి చంద్రశేఖర్ నాయుడిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈయన గతంలో గవర్నమెంట్ ప్లీడర్ (జీపీ)గా పనిచేశారు. ఈ సందర్భంగా అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ యాదవ్ చంద్రశేఖర్ను బుధవారం ఘనంగా సత్కరించి అభినందించారు. చంద్రశేఖర్ మరెన్నో పదవులు పొందాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో శంకర్ యాదవ్తో పాటు మిత్రులు, శ్రేయోభిలాషులు, శంకర్ యాదవ్ సేన ధనంజయులు, వాసు, సురేష్, అనిల్, పలువురు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ నగర అధ్యక్షులుగా శేషాద్రి మొదలియార్ నియామకం

తిరుపతి హెల్త్, జూలై 16 ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం తిరుపతి నగర అధ్యక్షులుగా శేషాద్రి మొదలియార్ను నియమిస్తున్నట్లు ఏపీ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కల్లూరి నాగరాజు గౌడ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం తిరుపతి ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల పాటి బుజ్జిబాబు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కల్లూరి నాగరాజు గౌడ్ బీసీ నగర అధ్యక్షులుగా శేషాద్రి మొదలియార్ను నియమించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆవుల పాటి బుజ్జిబాబు నుంచి శేషాద్రి మొదలియార్ నియామక పత్రాన్ని అందుకున్నారు.నేతలు మునస్వామి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## చెత్త డంప్ చేస్తే...అపరాధ రుసుం విధించండి

-డిప్యూటీ ఎంపిడిఓ దయాసాగర్



**తిరుపతిరూరల్, జూలై 16 ప్రభాతవార్త:** తిరుపతి 200 బైపాస్ రోడ్డులో చెత్త డంప్ చేస్తే...అపరాధ రుసుం విధించడమే కాకుండా కేసు నమోదు చేయించాలని తిరుపతిరూరల్ డిప్యూటీ ఎంపిడిఓ దయాసాగర్ ఆదేశించారు. బుధవారం గాంధీపురం గ్రామ పంచాయతీ నుండి 200 బైపాస్ రోడ్డుకు వెళ్ళే మార్గాన్ని డిప్యూటీ ఎంపిడిఓ పరిశీలించి, పంచాయతీ సిబ్బందికి తగు సూచనలు చేసారు. గుర్తు తెలియని ట్రాక్టర్లు చెత్తా చెదారాలను తీసుకొచ్చి, రోడ్డు పక్కనే వదిలేసి వెళ్తున్నాయని, ఆ ట్రాక్టర్స్ను ఎలాగైన గుర్తించాలన్నారు. బై పాస్ రోడ్డు నుంచి గాంధీపురం వెళ్ళే మార్గాన్ని శుభ్రం చేయించిన ఇన్చార్జి పంచాయతీ కార్యధర్శి లతశ్రీని అభినందించారు. రోడ్లను బ్యూటిఫికేషన్ చేయడం, రోడ్లు విస్తరించడం ద్వారా ఆయా గ్రామాలకు మంచి గుర్తింపు వస్తుందన్నారు. సువిశాసంగా రోడ్డును విస్తరించడం బాగుందని, రోడ్డుకు ఇరువైపుల చెట్లను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాంధీపురం ఇన్చార్జి కార్యధర్శి లతశ్రీ, పంచాయతీ సిబ్బంది వాసు, ప్రేమ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## వేదాంతపురంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'

-ఇంటింటికి అభివృద్ధి సంక్షేమ కరపత్రాలు పంపిణి



**తిరుపతిరూరల్, జూలై 16 ప్రభాతవార్త:** తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం గ్రామ పంచాయతీలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని గ్రామ టిడిపి అధ్యక్షుడు చెలుకుల పరంధామ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కూటమి ప్రభుత్వంలో జరిగిన జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పరంధామ యాదవ్ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వాని మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. గత ప్రభుత్వంలో అరాచకాలు, ఆక్రమణలు, దౌర్జన్యాలు ఈ ప్రభుత్వంలో లేవని, చంద్రబాబునాయుడు పాలన పారదర్శకంగా ఉందని తెలిపారు. ఎమ్మెల్యే పులివర్తి నాని సారధ్యంలో చంద్రగిరి నియోజకవర్గం అన్నివిధాల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్యామ్బాబు, ప్రదీప్రెడ్డి, చంద్ర ముదిరాజ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## సుమన్ ఆగడాలకు హద్దూ పద్దూ లేకుండా పోతోంది

- బాధితుడు వెంకటేశం ఆవేదన

తిరుపతి హెల్త్, జూలై 16 ప్రభాతవార్త :



సత్యవేడు ఎమ్మెల్యే కుమారుడు కోనేటి సుమన్ ఆగడాలకు హద్దూపద్దూ లేకుండా పోతోందని బాధితుడు వెంకటేశం ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్క్లబ్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితుడు వెంకటేశం మాట్లాడారు. తిరుపతి జిల్లా నారాయణ వనం మండలం ఎరుకంబట్టు రెవెన్యూ గ్రామ సర్వే నెం.86/1 0.77 సెంట్లు,86/2 1.92 సెంట్లు, 86/3లో 0.14 సెంట్లులలో మొత్తం ఎ 2.83 సెంట్ల భూమి మా తాత పేరుతో ఉందన్నారు. మా తాతకు ఐదు మంది కుమారులు.వారి వారసులమైన మేము ఆ భూమిని అనుభవించుకుంటూ భాగ పరిష్కారం కోసం కోర్టుకు వెళ్ళిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే ఈ నెల 10న కోనేటి సుమన్ చెప్పాడని మాజీ ఎంపీపీ గోవిందస్వామి కుమారుడు ముఖేష్ మా భూమిని కబ్జా చేసేందుకు జేసీబీతో వచ్చి ఆ భూమిని చదువును చేసేందుకు ప్రయత్నించడం జరిగిందన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేశామని, వెంటనే ముఖేష్పై పోలీసులు, కలెక్టర్, ఎస్పీ చట్టపరమైన చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సి. రమేష్, సీఎస్ పన్నీర్ సెల్వం, సీపీ దొరైరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## తుడా చైర్మన్ను కలిసిన ఇండియన్ చెస్ గ్రాండ్ మాస్టర్ అభిజిత్ కుంతే

**తిరుపతి క్రీడ, జూలై 16, ప్రభాతవార్త** తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్, చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాలర్స్ దివాకర్ రెడ్డి ని 4వ ఇండియన్ చెస్ గ్రాండ్ మాస్టర్ ధ్యాన్ చంద్ అవార్డు గ్రహీత అభిజిత్ కుంతే మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ను అభినందించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చెస్ అభివృద్ధికి డాలర్స్ దివాకర్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చెస్పై శిక్షణ ఇచ్చేందుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సుముఖంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర చెస్ అసోసియేషన్ కెవివి శర్మ పాల్గొన్నారు.

## గుంతలు తీశారు.. కానీ మొక్కలు నాటడం మరిచారు



**పాకాల, జూలై 16, ప్రభాతవార్త** పాకాల మండలం పరిధిలో పాకాల తిరుపతి మెయిన్ రోడ్డుకు ఒకవైపు మొక్కలు నాటడం కోసం నెల రోజుల క్రితం భారీ గోతులను జెసిబితో తీశారు. కానీ ఒకే ఒక మొక్క నాటి మమా అనిపించి మిగిలిన గోతులలో మొక్కలు నాటకుండా నిర్లక్ష్యంగా ఆలా వదిలేశారు. నిత్యం ఇటుగా వెళ్లే ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల పిల్లలు, వారిని స్కూల్లో దింపటానికి బడికి వస్తున్న పెద్దలు ఈ గోతుల్లో పడి గాయాల పాలవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరిచిపోయిన మొక్కలను నాటవల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



**పాకాల, జూలై 16, ప్రభాతవార్త** పాకాల మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మొగరాల నందు పనిచేసి ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన బదిలీల్లో బదిలీపై వివిధ పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులు బాలాజీ నాయుడు, జయచంద్ర నాయుడు, గణపతి బోధనేతర సిబ్బంది దేవరాజులు, రేష్మాలను పాఠశాల ఉపాధ్యాయ బృందం పాఠశాల విద్యా కమిటీ వైస్ చైర్మన్ సురేష్ బాబులు దుశ్శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజనల్ చైర్పర్సన్ రామయ్య, ఉపాధ్యాయులు వనపర్తి వెంకట సిద్ధులు, ఆదికేశవులు, రామమూర్తి, సుల్తాన్, నీరజ , విమలా విక్టోరియా, ప్రమోదిని, బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కర్లపూడిలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు తొలగించండి

- తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

**కేవీబీ పురం, జూలై 16 ప్రభాతవార్త:** మండలంలోని కర్లపూడి గ్రామ సమీపంలోని కోవనూరు రెవెన్యూ సర్వే నెం.262 బ్లాక్లో సుమారు 54 ఎకరాలప్రభుత్వ భూములను కొందరు ఆక్రమిస్తున్నారని కేవీబీ పురం తహసీల్దార్ కార్యాలయం వద్ద గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. వారికి సీపీఎం పార్టీ మద్దతుగా ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు దాసరి జనార్దన్, మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజులు ధర్నాలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ భూములు ఆక్రమణలు తొలగించి పేదలకు ఇంటి స్థలాలు పంచి, ఇప్పటికే వాడుకుంటున్న శ్మశనాలకు కేటాయించి మిగిలిన భూములను భూమి లేని పేదలకు పంచాలని తహసీల్దార్కు విజ్ఞప్తి చేశారు. స్పందించిన తహసీల్దార్ మాట్లాడుతూ కర్లపూడిలోనిప్రభుత్వ భూములను ఆక్రమణలు తొలగించి బోర్డులు పెట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కర్లపూడి గ్రామస్తులు మధు, వెంకటయ్య,నాగరాజు, కొత్తూరు వరలక్ష్మి, ఎగువపూడి గిరిజనులు రమణయ్య, వెంకటమ్మ, మూడు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## కొటాల జడ్పీ హైస్కూల్కు స్ఫూర్తి ఫౌండేషన్ వితరణ

**చంద్రగిరి, జూలై 16 ప్రభాతవార్త:** స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్, డైరెక్టర్ మహేష్ కుమార్, పూర్వ విద్యార్థి ఎం.హేమశేఖర్ తమవంతుగా కొటాల జడ్పీ హైస్కూల్కు మూడు ఫ్యాన్లు వితరణ చేశారు. ఈ మేరకు బుధవారం పాఠశాల హెచ్ఎం టి.కేశవయ్యకు 3 ఫ్యాన్లు అందజేశారు. భవిష్యత్లో పాఠశాలకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. పాఠశాల తరపున హెచ్ఎం వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించాలి



వాకాడు, జూలై 16 ప్రభాతవార్త: మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్య పనులపై దృష్టి సారించి, దోమలు బెడద, అంటు వ్యాధులు ప్రబలకుండా చూడాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ వాణిరెడ్డి సూచించారు. బుధవారం వాకాడు గ్రామంలోని డిపో కాలనీ వీధులు, వర్మి కంపోజిట్ షెడ్డును అకస్మికంగా తనిఖీ చేసారు. రోడ్లు, డ్రైనేజీ కాలువలను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సర్వేలు తదితర విషయాలను ఎంపీడీవో శ్రీనివాసులు డిఎల్‌డిఓకి వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గూడూరు డివిజన్

## ఫల సరుకులు పంపిణీ



గూడూరు, జూలై 16 ప్రభాతవార్త : పట్టణంలోని డి.ఎస్.ఆర్ కమ్యూనిటీ హాల్ నందు లయన్స్ క్లబ్ ఆఫ్ గూడూరు వై.జె.పి. టౌన్ క్లబ్ సేవ కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు ఫల సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దాతగా వరిదిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా దాతగా వ్యవహరించారు. మురళి నాయుడు ఐదు వేల రూపాయలను అందచేశారు. ఈ సందర్భంగా వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఆర్.వి.రావు మాట్లాడుతూ దాతల సహకారం మరువలేనిది అన్నారు. యువత సేవా కార్యక్రమాల వైపు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు సుధాకర్, మురళి కృష్ణ, స్వామి, శ్రీనివాస్ యాదవ్, వెంకయ్య, గురునాధం, రవీంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మీడియేషన్ ఫర్ దినేషన్ ర్యాలీ




సూళ్లూరుపేట, జూలై 16 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలో లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మీడియేషన్ ఫర్ ది నేషన్ అనే పేరుతో ర్యాలీ నిర్వహించారు. స్థానిక మేజిస్ట్రేట్, జూనియర్ సివిల్ జడ్జ్ పి.సంయుక్త ఆధ్వర్యంలో ఈ ర్యాలీ స్థానిక వినాయకగుడి సెంటర్ నుంచి ఆర్టీసీ బస్టాండు వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా 90 రోజుల్లో తమ పెండింగ్ కేసులను కోర్టులో పరిష్కరించేందుకు వీలు కల్పించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ ఎం.మురళీకృష్ణ, ఎస్ఐ వి.బ్రహ్మనాయుడు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రకృతికుమార్, న్యాయవాదులు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, లొక్కు చలపతి, గణపతి, శ్రీరాములు యాదవ్, ధర్మాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు బెదిరింపులు ఆపాలి : సిఐటియు



గూడూరు, జూలై 16 ప్రభాతవార్త: గూడూరులో రాష్ట్ర, జిల్లా కమిటీల పిలుపు మేరకు ఏ.పీ. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల నిరవధిక సమ్మె బుధవారానికి నాలుగవ రోజుకు చేరుకుంది. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు యధా విధంగా సమ్మె కొనసాగించడం జరిగింది. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు వారి విధులను బహిష్కరించి బుధవారం నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్లడం జరిగింది. రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఎక్స్ గ్రేషియా, జీ.ఓ.నెం.36 ప్రకారం వేతనాలు అమలు తదితర డిమాండ్ల పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికుల చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం కార్యదర్శి ధారా కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు వెంకటరమణ, గౌరవాధ్యక్షులు జోగి.శివకుమార్, ఎస్.కామేశ్వరరావు, సి.హెచ్.సుబ్బారావు, ఎం.రమణయ్య. ఎస్కె నయీం, బి.మురళి, గూడూరు మణి,డి. మణమ్మ, కే.నారాయణమ్మ, ఓ. వరలక్ష్మి, సి.ఐ.టి.యు నాయకులు బి.వి.రమణయ్య, పామంజి మణి, అడపాల ప్రసాద్, బి.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యలయాలల్లో ఉద్యాన వన చెట్లు నాటాలి

**-సీనియర్ శాస్త్రవేత్త శ్యాంమ్ సుందర్ రెడ్డి**



వెంకటగిరిరూరల్, జూలై 16 ప్రభాతవార్త: ప్రభుత్వ కార్యలయాలల్లో ప్రభుత్వ వసతి గృహలల్లో ఉద్యన వన చెట్లు నాటేందుకోసం పెట్లూరు నిమ్మ చీనీ పరిశోదన కేంద్రం ఉచితంగా ఉద్యన వన మొక్కలు అందజేస్తుందని పరిశోదన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ పి శ్యాంమ్ సుందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన కార్యలయంలో మాట్లడుతూ అన్ని ప్రభుత్వ కార్యలయలల్లో మామిడి, జామ, సపోటా,నిమ్మ,బత్తాయి మొక్కలు నాటలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసత్రవ్తే కామ్‌దారి నాయక్ తదితరులు ఉన్నారు.

## మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లండి



వెంకటగిరి, జూలై 16 ప్రభాతవార్త: బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పార్టీ కార్యకర్తలు నాయకులకు సూచించారు. వెంకటగిరిలోని ఆయన నివాస గృహంలో పార్టీ నాయకులు కార్యకర్తలు కలిశారు. బాబు షూరిటీ మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేయించే అందరికి వివరించాలని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్న విషయాన్ని అందరికీ తెలియజేయాలని చెప్పారు. 2027 లోనే జమిలి ఎన్నికలు వస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ నక్క భానుప్రియ, వైస్‌చైర్మన్ బాలయ్య, మండల పార్టీ కన్వీనర్లు చింతల శ్రీనివాసులు రెడ్డి, ప్రసాద్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, కౌన్సిలర్లు శంకరయ్య, కళ్యాణి, పూజారి లక్ష్మి, శ్రీనివాసులు, వైసిపి జిల్లా మాజీ కార్యదర్శి హరికృష్ణ నాయకులు మురళీకృష్ణ, రాజారెడ్డి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పంటల బీమా పథకంపై అవగాహన



కోట, జూలై 16 ప్రభాతవార్త : మండలం ఉత్తమనెల్లూరు, కర్లపూడి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి సుచేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రకృతి వైపరిత్యాల వలన పంట నష్టం జరిగినప్పుడు పంటల బీమా పథకం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ఉపయోగపడుతుందని తెలిపారు. ఎకరాకు రూ.168 ప్రీమియం చెల్లించి ఆగస్టు 15వ తేదీలోగా రైతు సేవ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి సాయికుమార్, విఏఎలు పాల్గొన్నారు.

## కేసులను రాజీ చేసుకోవాలి : మీనాసుందరి

నాయుడుపేట, జూలై 16 ప్రభాతవార్త : గ్రామాల్లో ఏళ్ళతరబడి పెండింగ్‌లో ఉన్న కేసులను మధ్యవర్తుల ద్వారా చర్చించి రాజీ చేసుకోవాలని నాయుడుపేట జూనియర్ సివిల్ జడ్జి మీనాసుందరి తెలియజేశారు. ఈసందర్భంగా నాయుడుపేట జూనియర్ సివిల్‌జడ్జి మీనాసుందరి మాట్లడుతూ గ్రామాల్లో ప్రజలు బేషజాలకు పోకుండా ఏళ్ళ తరబడి కోర్టుచుట్టు తిరుగుతూ విలువైన సమయాన్ని వృదా చేసుకోకుండ మధ్యవర్తుల ద్వార చర్చించి కేసులను రాజీ చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో బార్‌అసోషియేషన్ అధ్యక్షుడు ఆశా చెంచుకృష్ణయ్య, సీనియర్ న్యాయవాది పార్ధసారధిరెడ్డి, సోమశేఖర్, కిషోర్, చదలవాడ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేదిలేదు : ఎమ్మెల్యే



నాయుడుపేట, జూలై 16 ప్రభాతవార్త : రాష్ట్రంలో వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు మహిళలను కించపరిచే విధంగా అనుచిత వాఖ్యలు చేస్తే ఊరుకునేదిలేదని అటువంటి వారికి త్వరలో తగినగుణపాఠం చెప్పడం జరుగుతుందని సూళ్ళూరుపేట శాసనసభ్యులు డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. ఆమె ఆధ్వర్యంలో బుధవారం నాయుడుపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లడుతూ కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై వైసిపి మాజీఎ మ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇటీవల కాలంలో చేసిన అనుచిత వాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. ప్రసన్నకుమార్‌రెడ్డి వెంటనే ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట పెళ్లకూరు,ఓజిలి,దొరవారిసత్రం మండలపార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య, విజయకుమార్ నాయుడు, వేమసాని శ్రీనివాసులునాయుడు, మాజీజడ్పిటిసి పేరంశెట్టి శ్రీరామ్‌ప్రసాద్, మైలారి రాజశేఖర్,అవదానం సుదీర్,పసల గంగా ప్రసాద్, నాన్నబాలు సుబ్బారావు తదితర తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల ధర్నా




సూళ్లూరుపేట, జూలై 16 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్త మున్సిపల్ ఎంప్లాయీస్ కార్మికుల సమ్మెలో భాగంగా స్థానిక మున్సిపాలిటీ కార్మికులు బుధవారం సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్టాండు వద్దనున్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. గత సమ్మెలో ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, రామయ్య, చిన్నయ్య, మురళీ రాజాబాబు, ఎస్ఎఫ్ఐ నాగరాజు, శామ్యూల్, అక్బర్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకుతోట అభిమానుల ఆధ్వర్యంలో అన్నదానం

సూళ్లూరుపేట, జులై 16 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన అభిమానులు స్థానిక బస్టాండ్ సెంటర్లో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దసంఖ్యలో హాజరైన పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కె.శ్రీధర్, వంశీ, కె.మార్కండేయులు, పాముూరు మునస్వామి, కొండలరావు, ఆలీభాయ్, రాజశేఖర్, కె.పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ కాలేజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో బద్రి

గూడూరు, జూలై 16 ప్రభాతవార్త: గూడూరులోని ఎస్.కే.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న డాక్టర్ బద్రి పీర్‌కుమార్ ఇటీవల తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ కాలేజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో తన పేరు నమోదయినందుకు సంతోషంగా వుందన్నారు. అలాగే జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ అయిన తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో పద్మశ్రీ నందమూరి తారకరామారావు, భారతరత్న పి.వి నర్సింహారావు జయంతి ఉత్సవాలు 2025 పురస్కరించుకుని డాక్టర్ బద్రి పీర్‌కుమార్ ఎన్‌టిఆర్ జాతీయ అవార్డు పొందినందుకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శివ ప్రసాద్ తోటి అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. శ్రీనివాసులు, అధ్యాపకులు డాక్టర్ గోవిందు సురేంద్ర, డాక్టర్ కే. కోటేశ్వరరావు, శ్రీధర్ శర్మ, కే. రవిరాజు, లక్ష్మి హిమబిందు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కేసుల్లో రాజీనే రాజమార్గం జూనియర్ సివిల్ జడ్జి




వెంకటగిరి, జూలై 16 ప్రభాతవార్త : పోలీస్ స్టేషన్ల, కోర్టుల చుట్టూ తిరగకుండా మధ్య వర్తిత్వం చేసుకోవాలని వెంకటగిరి జూనియర్ సివిల్ జడ్జి విష్ణువర్మ తెలిపారు. మధ్యవర్తిత్వం దేశం కోసం అనే నినాదంతో వెంకటగిరి పట్టణ పురవీధుల్లో జడ్జి, పోలీసులు, న్యాయవాదులు ర్యాలీ నిర్వహించారు. మధ్యవర్తిత్వం ద్వారా కేసులను రాజి చేసుకునేందుకు న్యాయవాదులతో కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కమిటీ ద్వారా రెండు వర్గాల వారు రాజీ నిర్ణయానికి వచ్చి కోర్టులో రాజీ పడవచ్చు నని తెలిపారు. హైకోర్టు, జిల్లా కోర్టులలో కేసులు లక్షల్లో పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. కక్షిదారులు కోర్టు చుట్టూ తిరిగి కాలయాపన చేసుకోకుండా కేసులు రాజీపడచ్చని తెలిపారు. సీనియర్ న్యాయవాది లక్కమనేని కోటేశ్వరరావు మాట్లాడుతూ అనేకమంది కేసుల్లో కోర్టులో చుట్టూరు తిరిగి అప్పుల పాలవుతున్నట్లు తెలిపారు. సిఐ ఏవి రమణ, ఎస్సైలు కామినేని గోపి, శంకర్రావు, న్యాయవాదులు రాజారావు, రాజేష్, రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం



కోట, జులై 16 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడితోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్ అన్నారు. బుధవారం కోటలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జలీల్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్లలో అన్ని రంగాల్లోను విధ్వంసం వాటిల్లిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన దక్షత వలన రాష్ట్రంలో విధ్వంసం నుంచి వికాసం వైపు పరుగులు తీస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి షంషుద్దిన్, దారా సురేష్, నౌషాద్, కిరణ్, టిడిపి అధికార ప్రతినిధి కోటేశ్వరరావు, మహిళా నాయకులు సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల పనితీరుపై సమీక్ష

కోట, జులై 16 ప్రభాతవార్త : మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం గూడూరు డివిజనల్ అభివృద్ధి అధికారి వాణి మండలంలోని పంచాయతీల పనితీరుపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బంగారు కుటుంబాలు ఎంపికకు మార్గదర్శకాలు వివరించారు. స్వర్ణ పంచాయతీల పురోగతిపై వివరించారు. ఇంటి పన్ను ఆన్‌లైన్‌లో చెల్లింపులు చేయాలని, పొరపాట్లకు అవకాశం ఇవ్వకూడదన్నారు. పారిశుధ్యం, నీటి సరఫరా, వాటర్ ట్యాంకులు శుభ్రం చేయడం వంటివి ఖచ్చితంగా జరగాలన్నారు. రాబోవు వర్షాకాలంలో మురికి కాలువలు శుభ్రం చేయించి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దిలీప్‌కుమార్, డిప్యూటీ ఎంపిడిఓ వేణు, సచివాలయాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జివిఆర్ నాయుడును పరామర్శించిన నెలవల



నాయుడుపేట, జూలై 16 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు జివిఆర్ నాయుడును మాజీఎంపి నెలవల సుబ్రమణ్యం బధవారం పరామర్శించారు. జివిఆర్ నాయుడు ఇటీవల కాలంలో కాలువిరిగి ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారన్న తెలుసుకున్న మాజీఎంపి నెలవల సుబ్రమణ్యం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి జివిఆర్ నాయుడు నివాసానికి చేరుకొని పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య విషయాలు కుటుంబసభ్యులను అడిగి తెలుసుకొన్నారు. ఈసందర్భంగా నెలవల మాట్లడుతూ జివిఆర్ నాయుడు త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోనికి రావాలని ఆయన ఆకాంక్షించారు.ఆయన వెంట మైలారీ రాజశేఖర్,జువ్వలపాటి మస్తాన్, ముత్యాలయ్య, పసల గంగాప్రసాద్ ఈవిఎస్ నాయుడు తదితరులు ఉన్నారు.

## పేటలో ఇంజనీరింగ్ కార్మికులు ర్యాలీ

నాయుడుపేట, జూలై 16 ప్రభాతవార్త : నాయుడుపేటలో ఇంజనీరింగ్ కార్మికులు జీతాలు పెంచాలంటూ సిఐటియు ఆధ్వర్యంలో నినాదాలు చేస్తూ బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఇంజనీరింగ్ కార్మికులు మాట్లడుతూ ఏపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ పెడరేషన్ ఆధ్వర్యంలో జీతాలు పెంచాలని సమ్మె చేపడుతున్నామని తెలియజేశారు.అందులో బాగంగా నాయుడుపేట పురవీధుల్లో ఇంజనీరింగ్ కార్మికులు జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ బైక్ ర్యాలీ చేపట్టడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌పై అవగాహన సదస్సు



దొరవారి సత్రం, జులై 16 ప్రభాతవార్త : దొరవారిసత్రం మండలం పరిధిలోని కల్లూరు గ్రామంలో డ్రగ్స్ పై ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు మాట్లాడుతూ డ్రగ్స్ వద్దు జీవితం ముద్దు డ్రగ్స్ బానిస కావద్దని విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు తల్లిదండ్రులు పిల్లల పై శ్రద్ధ ఉంచాలని పిల్లలు చెడు వ్యసనాలకు బానిస కాకుండా జాగ్రత్త తీసుకోవాలి జీవితం చాలా విలువైందని అతి చిన్న వయసులోనే బైక్ ప్రమాదాలు కు గురవుతున్నారని తెలిపారు కార్యక్రమంలో నాయుడుపేట సిఐ సంగమేశ్వర రావు ఎస్సై ఎస్ఐ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి పౌరుడికి ఆధార్ తప్పనిసరి

**- పక్కాగా ఆధార్ నమోదు ప్రక్రియ - కలెక్టర్ సుమిత్‌కుమార్**



చిత్తూరు, జులై 16 ప్రభాతవార్త: ప్రతి భారతీయ పౌరుడికి ఆధార్ తప్పనిసరి అని, ఆధార్ నమోదు ప్రక్రియను పక్కాగా చేపట్టాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఆధార్ నమోదు ప్రక్రియపై బుధవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్‌తో చాలా అంశాలు ముడిపడి వుంటాయని, సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపికకు ఆధార్ అనుసంధానంగా వుందని, ఆధార్ నమోదులో పొరబాట్లను తావులేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. 2011 సంవత్సరం నుండి ఆధార్ నమోదు నిరంతర ప్రక్రియ కొనసాగుతుందన్నారు. జిల్లాలో ప్రత్యేకంగా కుప్పం, నగరి నియోజకవర్గాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలన్నారు. వైద్య, విద్య, ఐసిడిఎస్, గ్రామ, వార్డు సచివాలయ శాఖల సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించాలని, రాష్ట్ర స్థాయిలో మన జిల్లా 58 శాతం వుందని, 0-5 సంవత్సరాల పిల్లలు, 3-6 సంవత్సరాల వరకు అంగన్‌వాడీల్లో వుండే పిల్లలు ఆధార్ నమోదు అయ్యారా! లేదా! పరిశీలించాలని కలెక్టర్ ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ నెలాఖరు నాటికి జిల్లాలో ఆధార్ నమోదు వంద శాతం వుండాలని, బర్త్ సర్టిఫికేట్ జారీ సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ విషయంపై త్వరలో అర్డీఓలు, తహసిల్దార్లు, మున్సిపల్ కమీషనర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 226 ఆధార్ నమోదు కేంద్రాలు వున్నాయని, ఇందులో 117 గ్రామ, వార్డు సచివాలయాలు, 7 ఈ-సేవా కేంద్రాలు, 9 పోస్టాఫీసులు, 9 బిఎస్ఎన్ఎల్ ఆఫీసులు, 14 బ్యాంకులు, 34 వైద్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యాలయాల ద్వారా ఆధార్ నమోదు, బయోమెట్రిక్ అప్‌డేషన్ ప్రక్రియ చేపట్టడం జరుగుతున్నదన్నారు. బయోమెట్రిక్ అప్‌డేషన్ నిరంతర ప్రక్రియగా వుందని, 0-5, 3-7 సంవత్సరాల మధ్య వయస్సులో ఒకసారి, 15.-17 సంవత్సరాల వయసు మధ్యలో మరొకసారి ఆధార్ అప్‌డేషన్ తప్పనిసరి అన్నారు. జిల్లాలో 0-5 సంవత్సరాల పిల్లల జనాభా జూన్ నాటికి 1.53 లక్షలు వుంటే చిత్తూరు జిల్లాలో 89 వేలకు మాత్రమే అంటే 58 శాతం మాత్రమే ఆధార్ నమోదు జరిగిందన్నారు. ఈ సమావేశంలో డిఎల్‌డిఓ రవికుమార్, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరీ, డిఎంహెచ్ఓ డాక్టర్ సుధారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ మళ్ళింపుకు సహకరించండి: సిఐ గోపి



శ్రీకాళహస్తి,జూలై 17 ప్రభాతవార్త : శ్రీకాళహస్తిలో నిర్వహించే ఉత్సవాల్లో ఆడికృత్తిక కుమారస్వామి కొండపై జరుగు పెద్ద ఉత్సవం అని సిఐ డి.గోపి అన్నారు.ఈ నెల 19 భరణి, 20న ఆడికృత్తిక సందర్భంగా భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది కాబట్టి బందోబస్తుతో పాటు ట్రాపిక్ నియంత్రణకు ప్రణాళిక రూపొందించినట్లు బుధవారం వివరించారు. ఈ మేరు బుధవారం డిఎస్‌పి నరసింహామూర్తి, సిఐ గోపిలు జిల్లా ఎస్‌పి హర్షవర్ధనరాజుతో సమీక్షించారు. బుధవారం సిఐ ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా ఆడికృత్తిక రోజు భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్‌ను మళ్ళించుటకు చర్యలు తీసుకున్నామన్నారు. ట్రాఫిక్‌కు నియంత్రణకు సుమారు 150 మంది బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.భక్తుల భద్రత దృష్ట్యా ఆలయ పరిసరాల్లో సుమారు 70 సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. డ్రోన్ కెమెరాలతో నేరాల నియంత్రణకు చర్యలు తీసుకున్నాము.ఆపరేట్ చేయటానికి పోలీసు స్టేషన్‌లో కంట్రోల్‌రూంను ఏర్పాటు చేసామన్నారు.

# అభిమానులు, రాజకీయ నాయకులు, యువత నడుమ డాలర్

**- డాలర్‌కు ఘన సన్మానాలు- మరెన్నో పదవులు పొందాలని ఆశీస్సులు**



తిరుపతి కలెక్టరేట్, జూలై 16 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా పనిచేస్తున్న డాలర్ దివాకర్‌రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తుడా ఛైర్మన్‌గా డాలర్ దివాకర్‌రెడ్డిని నియమించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం డాలర్ దివాకర్‌రెడ్డి అభిమానులు, శ్రేయోభిలాషులు, కూటమి నేతలు, కుల సంఘాల నేతలు, సభ్యులు, యువత డాలర్ దివాకర్‌రెడ్డిని తన చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువ పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. డాలర్ దివాకర్‌రెడ్డిని కలిసి అభినందించిన వారిలో ఇండియన్ చెస్ గ్రాండ్ మాస్టర్ అభిజిత్ కుంతే, ఆంధ్ర చెస్ అసోసియేషన్ కేవీవీ శర్మ, తిరుపతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన్ నేతలు పరమశివన్, ధనశేఖర్, ద్వారక, తిరుపతికి చెందిన యువకులు చరణ్, కోమల్, జ్యోతి, దిలీప్, హేమ, చైతన్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు జిల్లా అధ్యక్షులు మల్లికార్జున, ఎస్వీయూ ఎన్ఎంఆర్ ఉద్యోగుల అసోసియేషన్ సభ్యులు సిద్దయ్య, కామేష్, సురేష్, జగదీష్, వాసు, జయచంద్ర, సురక్ష డెవలపర్స్ వంశీ కృష్ణ, ముద్దు కృష్ణారెడ్డి, శ్రీకాళహస్తి యువత బాలాజీ, పళని,అమిత్, బాబు, ఇమ్రాన్, తిరుచానూరుకు చెందిన అఖిల్‌కుమార్‌రెడ్డి, గంగుడుపల్లి గ్రామ పంచాయితీకి చెందిన వాసుదేవరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, దేవరాజులురెడ్డి, చెంగారెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, శ్రీపతిరెడ్డి, గురువారెడ్డిలు కలిసిన వారిలో ఉన్నారు.అలాగే పుదిపట్ల గ్రామంలో వెలసిన శ్రీ చాముండేశ్వరి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం ఈనెల 24న ఘనంగా జరగనున్న నేపథ్యంలో డాలర్‌ను కలిసి ఆ కార్యక్రమానికి పుదిపట్ల ప్రజలు ఆహ్వానించారు.

## ప్లాస్టిక్‌పై నియంత్రణ లేకపోతే భవిష్యత్ ప్రమాదం

**ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ కోటేశ్వరయ్య**



పుత్తూరు, జూలై 16 ప్రభాతవార్త : ప్లాస్టిక్ మన జీవితంలో ఒక భాగమైనప్పటికీ దాని వినియోగంపై నియంత్రణ లేకపోతే భవిష్యత్ ప్రమాదంలో పడుతుందని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.కోటేశ్వరయ్య అన్నారు. బుధవారం కాలేజీలో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కాలేజీ వృక్ష శాస్త్ర, ఎకో క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ప్లాస్టిక్ పట్ల అవగాహన కలిగించే ఉద్దేశంతో ప్రదర్శనశాల ఏర్పాటు చేశారు. తప్పనిసరిగా అవసరం లేకపోయినప్పటికీ వాడుతున్న ప్లాస్టిక్ వస్తువుల గురించి, ప్లాస్టిక్ పునర్వినియోగం చేసే విధానాల గురించి ప్రదర్శన శాలలో వివరించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్లాస్టిక్‌ను కాల్చడం వల్ల విడుదలయ్యే వాయువులు పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తాయని, ప్లాస్టిక్ వల్ల డ్రైనేజీకి ఆటంకం కలుగుతుందని అలాగే ప్లాస్టిక్‌ను అధికంగా వినియోగించడం వల్ల క్యాన్సర్ తదితర ప్రమాదకర వ్యాధులు వస్తాయని తెఇపారు. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో క్షయమయ్యేందుకు వందల సంవత్సరాలు పడుతుందన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ చెరువులు, నదులు, సముద్రాల్లో చేరుతున్న ప్లాస్టిక్ వ్యర్థాల కారణంగా జలచరాలు మరణిస్తున్నాయన్నారు. వీలైనంత వరకూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ... తప్పని సరి అయినపుడు పునర్వినియోగం, రీసైక్లింగ్ తదితర కార్యర్రకమాలు చేయాలన్నారు. ప్రదర్శనలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులతో పాటు ఎస్ఆర్ఎస్ జూనియర్ కాలేజీ విద్యార్థులు, ప్రభుత్వ జూనియర్ బాలికల కాలేజీ విద్యార్థినులు, ఎస్ఆర్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని సందర్శకులకు ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వృక్ష శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జె.కోటేశ్వరరావు, ఎకో క్లబ్ కన్వీనర్ ఎస్.పద్మావతి, ఐక్యు ఎసి సమన్వయకర్త డాక్టర్ పి.సుజన, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మన్యం నరసింహులు, అధ్యాపకులు డాక్టర్ ఆర్.బి.వాణిశ్రీ, డాక్టర్ శ్యామ్‌సన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**-టిటిడి ఈఓ,అదనపు ఈఓ**



తిరుమల, జూలై 16ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని టిటిడి ఈఓశ్యామలరావు, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆదేశించారు. శ్రీవాణి టిక్కెట్లు జారీచేసే నూతన కేంద్రంలో భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా క్యూలైన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. బుధవారం మధ్యాహ్నం టిటిడి ఈఓ శ్యామలరావు, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులతో కలసి తనిఖీ చేశారు. ఏఎన్‌సి,హెచ్‌విసి విచారణ కార్యాలయాల వద్ద జరుగుతున్న ఆధునీకరణ పనులను తనిఖీ చేసి అధికారులకు సూచనలు చేశారు.

## చంద్రప్రభ వాహనంపై ఊరేగిన కోదండరాముడు

తవణంపల్లి, జులై 16 ప్రభాతవార్త: మండలంలోని టి.పుత్తూరు గ్రామంలో వెలసిన శ్రీకోదండరామ స్వామి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీసీతాలక్ష్మణ సమేతుడైన కోదండరాముడు చంద్రప్రభ వాహనంపై గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనిమిచ్చారు. దేవస్థానంలో ఈ నెల 7వ తేదీ నుండి స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతున్న విషయం విదితమే. ఇందులో భాగంగా బుధవారం స్వామి వారికి చంద్రప్రభ వాహన సేవను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పామినివాండ్లపల్లికు చెందిన తన్నేరు రామకృష్ణ అండ్ సన్స్ కుటుంబీకులు ఉభయదారులుగా వ్యవహరించారు. రాత్రి ఉభయదారులు వరుస ఉభయం తీసుకురాగా స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి దూపదీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం అలంకరించిన చంద్రప్రభ వాహనంను స్వామివారిని వుంచి మంగళవాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల్లో ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సిద్ధేశ్వరరెడ్డి, ఉత్సవ ఉభయదారులు, పరిసర గ్రామస్తులు పాల్గొన్నారు.